### టెక్నికల్ అద్భుతం...

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి.


# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక


### గోదారి గట్టు మీద రామచిలుకవే..

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.


సూర్యాపేట | సోమవారం | 10-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 358 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## దండకారణ్యంలో... రక్తటేరులు..

- 31 మంది మావోయిస్టులు.. ఇద్దరు జవాన్లు మృతి..
- ఇద్దరి జవాన్లకు తీవ్ర గాయాలు.
- మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు



2

చర్ల ఫిబ్రవరి 9( నిజం న్యూస్ ) మండల సరిహద్దు చతీష్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో తుపాకుల మోత తో దద్దరిల్లుతోంది. పచ్చని అడవిలో రక్తటేరులు పారుతున్నాయి భద్రతాఫలకాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు..

## ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే



- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు

2

## ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రాజీనామా

- ఎల్జీకి రాజీనామా లేఖ అందజేసిన ఆప్ నేత
- అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమితో రిజైన్
- కల్కాజీ నుంచి గెలుపొందిన అతిశీ



2

- బీజాపూర్ లో కాల్పుల మోత
- 31 మంది నక్సల్స్ మృతి... ఇద్దరు జవాన్ల మరణం

మావోయిస్టులకు అతి భారీ నష్టం

- ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## భద్రతా బలగాలకు ఇది అతి పెద్ద విజయం..

2

- భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి09,(నిజం చెపుతాం) మావోయిస్టులకు ఇవాళ అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. మానవ వ్యతిరేక నక్సలిజంను అంతమొందించడంలో ఇద్దరు ధైర్యశీలురైన జవాన్లను కోల్పోయాం అని తెలిపారు. ఇటువంటి అమరవీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మరణించిన జవాన్లకుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని అమిత్ షా వివరించారు.

## స్కూల్ యూనిఫాంలో చెట్టుకు ఉరివేసుకున్న ఇద్దరు బాలికలు



- ఒడిశాలోని మల్కనగిరి జిల్లాలో ఘటన
- రెండ్రోజుల క్రితం అదృశ్యమైన బాలికలు
- సమీపంలోని అడవిలో చెట్టుకు వేలాడుతూ కనిపించిన విద్యార్థినులు

2

## బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలి

- తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం.. అనంతరం ప్రెస్ మీట్
- బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు
- బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్
- బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



## మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

- మణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
- నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
- ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్
- సాయంత్రానికి రాజీనామా

2



## బీఆర్ఎస్ తో స్నేహం చేయడమే ఆప్ ఓటమికి కారణం

- కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఢిల్లీలో ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని వెల్లడి
- పార్టీ పిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదని స్పష్టీకరణ



హైదరాబాద్,ఫిబ్రవరి09,(నిజం చెపుతాం) స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ లాంటి పార్టీతో స్నేహం చేయడం వల్లే ఢిల్లీలో ఆప్ ఓడిపోయిందని వ్యాఖ్యానించారు. ఆప్... కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసి ఉంటే తప్పకుండా గెలిచేదని అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకపోగా, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిందని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్ ఎప్పుడో కోల్పోయిందని, ఆ పార్టీ నేతలు ఓసారి గతంలోకి చూసుకుంటే బాగుంటుందని కడియం శ్రీహరి హితవు పలికారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను మంత్రులను చేసింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. అప్పుడుఫిరాయింపులు ప్రోత్సహించి, ఇప్పుడు శు ద్ధపూసల్లా మాట్లాడితే సరిపోతుందా? అని విమర్శించారు. మీరు చేస్తే సంసారం... మరొకరు చేస్తే వ్యభిచారమా? అని నిలదీశారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీంకోర్టు విచారణలో ఉందని... దీనిపై ఎలాంటి తీర్పు వచ్చిన పాటిస్తానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఉప ఎన్నిక వస్తే ధైర్యంగా ఎదుర్కొంటానని అన్నారు.

## ట్రక్ ను ఢీ కొట్టి మంటల్లో చిక్కుకున్న బస్సు..

### మెక్సికోలో 41 మంది సజీవ దహనం

ఫిబ్రవరి09,(నిజం చెపుతాం) దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం సంభవించింది. వేగంగా వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ట్రక్కు డ్రైవర్ తో పాటు బస్సులోని ప్రయాణికులు మొత్తం 41 మంది చనిపోయారు. ప్రమాద సమయంలో డ్రైవర్ సహా బస్సులో



48 మంది ప్రయాణికులు ఉన్నారని అధికారులు తెలిపారు.


## తెలంగాణలా సెట్, పీజీ సెట్ తేదీలు

- టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్, ఈసెట్ షెడ్యుల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి
- మే 12న టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్ష
- జూన్ 6న టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష



## స్థానిక ఎన్ఆర్ఐ భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్

- 11వ తేదీ శ్రీవారి దర్శనం కోసం నేడు తిరుపతి స్థానిక భక్తులకు టోకెన్ల పంపిణీ
- ఎన్ఆర్ఐ భక్తుల బ్రేక్ దర్శనాలను పెంపు చేసిన టీటీడీ
- 50 నుంచి 100కు పెంచుతూ టీటీడీ కీలక నిర్ణయం



ఫిబ్రవరి09,(నిజం చెపుతాం) తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్థానిక (తిరుపతి), ఎన్ఆర్ఐ భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు టీటీడీ కీలక ప్రకటన చేసింది. తిరుపతి స్థానికులు ఈ నెల 11న తిరుమల శ్రీవారి దర్శనం కోసం 9వ తేదీ (నేడు) తిరుపతిలో టోకెన్లు జారీ చేస్తున్నట్లు తెలిపింది. తిరుపతిలోని మహతి ఆడిటోరియం, తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాలు నందు ఈ నెల 9న దర్శన టోకెట్లు జారీ చేయనున్నారు. 4న రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి నెలలో స్థానికులకు శ్రీవారి దర్శనాన్ని మొదటి మంగళవారం నుంచి రెండో మంగళవారానికి మార్పు చేసిన విషయం విదితమే. ఇక, తిరుమలకు వచ్చే ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ)కు ఇకపై రోజుకు వంద మంది వీఐపీ దర్శనాలకు అనుమతిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ఇప్పటి వరకూ రోజుకు 50 మంది ఎన్ఆర్ఐలకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనానికి అవకాశం ఉండగా, ఆ సంఖ్యను వందకు పెంచారు. ఎన్ఆర్ఐ భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది.

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందన

**మొదటిపేజీ తరువాయి..**

ఇక, 2026 మార్చి 31 లోపే దేశంలో నక్సలిజంను రూపుమాపుతామని పునరుద్ఘాటించారు. తద్వారా దేశంలో ఏ పౌరుడు నక్సలిజం కారణంగా ప్రాణాలు కోల్పోయేపరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కాగా, ఈ ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.

## ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే: బండి సంజయ్

**మొదటిపేజీ తరువాయి..**

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని... ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు. వివిధ స్కాముల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలుపు కోసం బీఆర్ఎస్ అంతర్గతంగా పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలను ఎండగట్టాలని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పాలని బీజేపీ నేతలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం ప్రజలు వేచిచూస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులే దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడంటేనే పరిస్థితి అర్థమవుతోందని అన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడక అని బండి సంజయ్ విమర్శించారు. బీసీల లెక్క పెరగాలి కానీ, ఎలా తగ్గుతుంది? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఎన్ని నిధులు ఇచ్చామో చర్చకు తాము సిద్ధం అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రాజీనామా

**మొదటిపేజీ తరువాయి..**

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత అతిశీ మార్లేనా రాజీనామా చేశారు. ఈమేరకు ఆదివారం ఉదయం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి నేపథ్యంలో అతిశీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా అతిశీ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తమ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. పార్టీ ఓటమి పాలైనప్పటికీ బీజేపీ అక్రమాలు, అవినీతిపై తాము చేస్తున్న పోరాటం మాత్రం ఆపబోమని స్పష్టం చేశారు. పార్టీలో కీలక నేతలు ఓడిపోవడం విచారకరమని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన కల్కాజీ ఓటర్లకు అతిశీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలుపాలైనప్పటికీ సీఎం పదవిని అంటిపెట్టుకుని ఉన్న కేజ్రీవాల్.. బెయిల్ పై బయటకు వచ్చాక రాజీనామా చేశారు. పార్టీ సీనియర్ నేత అతిశీని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారు. అనూహ్యంగా దక్కిన సీఎం పదవిలో బాధ్యతగా పనిచేస్తూనే ఎన్నికల తర్వాత మళ్లీ కేజ్రీవాలే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని అతిశీ చెబుతూ వచ్చారు. అయితే, తాజా ఎన్నికల్లో కేజ్రీవాల్ సహా పార్టీ కీలక నేతలు ఓటమి పాలవడంతో అతిశీ తన పదవికి రాజీనామా చేశారు.

## స్కూల్ యూనిఫాంలో చెట్టుకు ఉరివేసుకున్న ఇద్దరు బాలికలు

**మొదటిపేజీ తరువాయి..**

.ఒడిశాలో ఇద్దరు బాలికలు స్కూలు యూనిఫాంలో చెట్టుకు ఉరివేసుకుని కనిపించారు. మల్కనగిరి జిల్లాలో నిన్న జరిగిందీ ఘటన. బాధిత బాలికలు ఇద్దరు రెండ్రోజుల క్రితం అదృశ్యమయ్యారు. వారిలో ఒకరిని ఎంవీ74 గ్రామానికి చెందిన జ్యోతి హవల్దార్ (13), మరో బాలికను ఎంవీ 126 గ్రామానికి చెందిన మందిరా సోది (13)గా గుర్తించారు. వీరిద్దరూ స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నారు. బాలికలు ఇద్దరూ గురువారం నుంచి కనిపించడం లేదు. దీంతో వారి కోసం కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సమీపంలోని అడవిలో ఓ చెట్టుకు వేలాడుతున్న బాలికల మృతదేహాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను దించి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. వారు ఆత్మహత్య చేసుకున్నారా? లేదంటే, ఎవరైనా చంపి వారిని చెట్టుకు వేలాడదీశారా? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

**మొదటిపేజీ తరువాయి..**

కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ... మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు.

# దండకారణ్యంలో... రక్తటేరులు....

**- 31 మంది మావోయిస్టులు.. ఇద్దరు జవాన్లు మృతి..**
**- ఇద్దరి జవాన్లకు తీవ్ర గాయాలు.**
**- మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు**




చర్ల ఫిబ్రవరి 9( నిజం న్యూస్ ) మండల సరిహద్దు చతీష్ గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో తుపాకుల మోత తో దద్దరిల్లుతోంది. పచ్చని అడవిలో రక్తటేరులు పారుతున్నాయి భద్రతాఫలకాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు ఇద్దరు జవాన్లు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన జవాన్లను మెరుగైన వైద్యం కోసం బీజాపూర్ ఆసుపత్రికి హెలికాప్టర్లో తరలించారు. పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికకు సంబంధించిన భద్రతా బలగాలకు కీలక సమాచారం మేరకు ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఆదివారం తెల్లారుజామున భద్రత దళాలు యాంటీ మావోయిస్టుల ఆపరేషన్ చేపట్టాయి ఈ సమయంలో కాల్పులు మొదలయ్యాయి భద్రత దళాలు ప్రతి స్పందించాయి ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం గత వారం రోజుల క్రితం బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందిన ది విధితమే. ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు రాష్ట్ర కమిటీ సభ్యులు బండి ప్రకాష్ ఆడెల్లి భాస్కర్ ఉన్నట్లు తెలుస్తోంది మావోయిస్టులలో సంఘటన స్థలాల్లో ఏకే 47. ఎస్ ఎల్ ఆర్. ఐ ఎన్ ఎస్ ఏ ఎస్. రైఫుల్. 303 బి జి ఎల్. లాంచర్ ఆయుధాలు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన మావోయిస్టులలో ఇద్దరు రాష్ట్ర కమిటీ సభ్యులు బండి ప్రకాష్. ఆడెల్లి భాస్కర్. ఉన్నట్లు సమాచారం.

# బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పురుషోత్తం రెడ్డి

**- నామినేషన్ సందర్భంగా హాజరైన హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**
**- బండి సంజయ్ కు చౌటుప్పల్ లో ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు**



చౌటుప్పల్,ఫిబ్రవరి 9(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మరియు రూరల్ శాఖ తరపున వరంగల్,ఖమ్మం, నల్గొండ,ఉపాధ్యాయ-అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పురుషోత్తం రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి కి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో భారతీయ జనతా పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు.అదేవిధంగా పార్టీకి ఆకర్షితులై అంకిరెడ్డి గూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి, మరియు కొందరు బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత,అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి గారు,మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలె చిరంజీవి,గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, చినుకుని మల్లేష్ యాదవ్,రాధారపు సత్తయ్య,దిండు భాస్కర్ గౌడ్,పబ్బు వంశీ గౌడ్ రంగయ్య,దామోదర్ రెడ్డి, మరియు పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు,మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల మహా ధర్నా కరపత్రాన్ని విడుదల చేసిన జూకంటి పౌల్

ఆలేరు ఫిబ్రవరి 9 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ వద్ద ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10వ తేదీన ఇందిరా పార్కు వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న బిజెపి నిరంకుశ విధానాలకు ను నిరసిస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు.రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టు బాటు ధర చట్టం చేసే ఎం.ఎస్.సి చట్టం చేసేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించలని,ఉపాధి హామీ చట్టం 86 కోట్లు తగ్గించడం సరి కాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కమిటీ అధ్యక్షులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ,మండల కమిటీ సభ్యులు పొన్నం లక్ష్మయ్య,కెవిపిఎస్ మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు గ్యార విజయ,కోయ రమ్య,ఎలిజబెత్ గ్యార హేమ,పొన్నాల హైమ,కోనపురం హేమలత,గ్యార బిక్షపతి,కేతావత్ లక్ష్మానాయక్,గ్యార నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సూర్యోదయ వాకర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక

ఆలేరు ఫిబ్రవరి 9 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్యుల సమావేశం స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు చేయడం జరిగింది.ముఖ్యంగా వైద్య, క్రీడా,సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది.అనంతరం పూల నాగయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.నూతన కార్యవర్గం లో అధ్యక్షులు గా మోరిగాడి మల్లేష్ గౌడ్,ఉపాధ్యక్షులు బందెల సుభాష్,అంగడి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి షరాబు సంతోష్,సహాయ కార్యదర్శి న్యాతగాని మల్లికార్జున్,కోశాధికారి బోడ పట్ల శ్రీశైలం,గౌరవ సలహాదారులుగా మంగ నరసింహులు,పుట్ట మల్లేష్,గిరిరాజు వెంకటయ్య,కొలుపుల హరినాథ్,ఎమ్మెస్ విజయ్ కుమార్,యంబ నరసింహులు,మాదాస్ జోసెఫ్,పూల శ్రావణ్ కుమార్,ముదికొండ శ్రీకాంత్,పత్తి వెంకటేష్,మొరిగాడి వెంకటేష్ లు ఎన్నికయ్యారు.సమావేశం అనంతరం ఎన్నికైన సభ్యులచే ఎన్నికల అధికారి అయిన పూల నాగయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.అనంతరం కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారికి సభ్యులచే సన్మానం చేయడం జరింగింది.



# పవర్ లూమ్స్ కు కాలనీవాసులు సహకరించాలి

జనవరి 9 నకిరేకల్ ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని రంగారెడ్డి నగర్ కడపర్తి రోడ్డు నందు చిట్టిపోలు యాదగిరి పద్మశాలి గత 30 ఏళ్లుగా మర మగ్గాలు ( సాంచలు ) నడుపుకొని కులవృత్తి ఆధారంగా జీవిస్తున్నాడు వారు స్థాపించినప్పుడు అక్కడ ఎలాంటి జన నివాసాలు ఇండ్లు నిర్మాణంలో లేవు అన్ని గవర్నమెంట్ పర్మిషన్లతో విద్యుత్ అధికారుల కాలుష్య బోర్డు పర్మిషన్లు తోనే మరమగ్గాలను నడిపిస్తున్నాడు అందులో పని చేసే కుటుంబ సభ్యులు అందులో పని చేసే వర్కర్ల కుటుంబ లు జీవనోపాధి పొందుతున్నారు గవర్నమెంట్ నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుపుతున్నారు జియో ట్యాగ్ నెంబరు కూడా కలదు శబ్ద కాలుష్యము రాకుండా ఆధునాతన మర మగ్గములతో నడుపుతున్నారు కావున చుట్టుపక్కల ఉన్న ఇండ్ల వారందరూ సహకరించాలని కోరుచున్నాడు చిట్టిపోలు యాదగిరిపై వారు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ నల్గొండ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చిలుకూరి సుధాకర్ నకిరేకల్ మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి పద్మ పవర్ ట్రామ్ సంఘం అధ్యక్షులు చిట్టిపోలు పాండారి పవర్లూమ్ వర్కర్స్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# దేశ అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్న మోడీ కంతుల శంకర్



ఆలేరు ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం) దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఢిల్లీ ప్రజలు శాసనసభ ఎన్నికల ద్వారా బిజెపి పార్టీకి అఖండ విజయాన్ని అందించిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కేంద్రంలో బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది.దేశ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఢిల్లీ ప్రజలు శాసనసభ ఎన్నికల ద్వారా బిజెపి పార్టీకి అఖండ విజయాన్ని అందించిన సందర్భంగా ఆలేరు బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది.

# పేద విద్యార్థి చదువుకు కుటుంబానికి బాసటగా నిలిచిన



## - మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యా సాగర్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి09,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామపరిధిలోని శేరిగూడెం లో నిరుపేద విద్యార్థి10 పదవ వ తరగతి చదువుతున్న దేవరకొండ భరత్ చంద్ర కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గుడిమల్కాపూర్ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి ధైర్యం చెప్పి వారికి ఆర్థిక సహాయం ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి రావడానికి సైకిల్ ని బహుకరించడం బహుకరించారు.భరత్ చంద్ర ను 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి కుటుంబానికి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉన్న తన వంతు సహకారం చేస్తానని మాజీ ఎంపీటీసీ కవిత విద్యాసాగర్ గారు చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు కర్తాల కిషన్,మాజీ ఉపసర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి రాందాస్,మురుదొడ్డి శ్రీనివాస్,సి రిపంగి శంకర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి 327 జిల్లా కోశాధికారిగా..ఇంజ మహేష్



రాజపేట,ఫిబ్రవరి9 (నిజంచెపుతాం) తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి 327 యూనియన్ సర్వసభ సమావేశం ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రం స్థానిక దీప్తి కన్వెన్షన్ లో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఒకగ్రీవంగా జిల్లా కోశాధికారిగా ఇంజ మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇంజ మహేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన. యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్, కంపెనీ అధ్యక్షులు సురేష్ కుమార్, ఎలక్షన్ ఆఫీసర్ తులసీదాస్,జిల్లా అధ్యక్ష కార్యదర్శి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులకు,యూనియన్ నాయకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా గడి మైసమ్మ తల్లి పండుగ




తుర్కపల్లి, ఫిబ్రవరి 09(నిజం చెపుతాం) : మండలం వాసాలమర్రి గ్రామంలో గడి మైసమ్మ తల్లి దేవాలయంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా గడి మైసమ్మ తల్లి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడీల వంశస్తుల ఆధ్వర్యంలో గడి మైసమ్మ తల్లికి బోనాలు ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కోల ఆంజనేయులు,సుగుణమ్మ, శ్రీరాములు ప్రమీల, శ్రీరాములు, పాండు ,యాదగిరి, రామచంద్రం ,లింగం, శ్రీనివాస్, నర్సింలు, జనార్ధన్, రవి ,రాజు, అమరేందర్, రంగయ్య ,బిక్షపతి, చంద్రశేఖర్, సింగం వెంకటేశం, పెండెం రవి , పాల శ్రీనివాస్, మాదాసు జహంగీర్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ట

# గడపగడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకువెళ్లాలి

## - బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

చౌటుప్పల్,ఫిబ్రవరి 9(నిజం చెపుతాం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకువెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ఎనగంటి తండా గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎనగంటి తండా స్థానిక ఎన్నికల ఇన్చార్జీలు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాల పై పార్టీ నాయకులతో చర్చించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నందువల్ల కార్యకర్తలు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పలు సూచనలను, మార్గదర్శకాలను



తెలిపారు.జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కరెంటోతు రాజు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్,శంకర్ నాయక్,నీలు నాయక్,హాము నాయక్,నాను నాయక్,రఘు నాయక్,గుణామ సక్కు నాయక్,రాము నాయక్,గ్రామ ముఖ్య నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఫిబ్రవరి 09 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఆపరేషన్లు చేయించి వదిలేయకుండా ఆపరేషన్ అయిన వారికి రెండవ సారి వైద్య పరీక్షలు చేయించిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల చూపు చల్లగా ఉండాలని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి సమస్యలు వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు... ఆపరేషన్ అయిన వారికి రెండోసారి కంటి పరీక్షలు జనవరి 19న మునుగోడు లో ని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం లో 1058 మందికి కంటి వైద్య



పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు.... ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఈరోజు (9-2-25, ఆదివారం) మరల వైద్య శిబిరం నిర్వహించి ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని పరీక్షలు చేయించారు... కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే నిర్వహిస్తున్నామని తెలిసినప్పటికీ గతంలో జరిపిన వైద్య శిబిరానికి రాని వాళ్ళు కూడా( కొత్త వాళ్ళు)రావడంతో 310 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు... వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు...

# సాగునీటి కష్టాలు తీర్చండి..ఎమ్మెల్యేకు రైతుల వినతి

రాజపేట,ఫిబ్రవరి9(నిజంచెపుతాం) కాళేశ్వరం 15వ ప్యాకేజీ జగదేవ్ పూర్ ఓటి కాలువ ద్వారా రాజపేట మండలం మల్లగూడెం చెరువులోకి నీటిని విడుదల చేసి అక్కడి నుండి గొలుసుకట్టు కాలువల ద్వారా మండలంలోని అన్ని చెరువులకు నీటిని విడుదల చేసి ఇక్కడ రైతులను ఆదుకోవాలని,సుమారు 25 రోజుల నుంచి రైతులు నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు.ఆదివారం రాజపేట మండల కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యేకు రైతులు, జేఏసీ నాయకులు గాంధీ చౌరస్తా వద్ద వినతి పత్రం అందించి తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వేడుకున్నారు.కార్యక్రమంలో రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్,పీఎసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బెడిదే వీరేశం,సందిలా భాస్కర్,బొంగోని ఉప్పలయ్య, జెన్నే సిద్ధులు,అంకతి



వెంకటేష్,రేగు ఎల్లయ్య, రేగు శ్రీశైలం, చలమలపల్లి లక్ష్మణ్, బండి సిద్ధులు, నరసింహులు, కిష్టయ్య, దయ్యాల రవి, సీతయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్

రాజపేట, ఫిబ్రవరి (నిజంచెపుతాం) రాజాపేట మండల మండల కేంద్రానికి చెందిన సీత విఠలయ్య ఇటీవల మరణించగా ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ నెమిల కేదారి గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు నెమిల నరేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడేపు ఉపేందర్,గణేష్, నెమిలె రమేష్, ఐరెని నవీన్,పొట్టబత్తిని వెంకటేష్, భద్రయ్య, అకిరెడ్డి ఆంజనేయులు,సట్టు నాని,గౌటే భాస్కర్, చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్, చింటూ,దిడ్డి అవినాష్ ఎర్ర చిన్న, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పని చేయాలి

## - యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్

చౌటుప్పల్,ఫిబ్రవరి 9(నిజంచెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లక్కారంలో గల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం స్థాయి యువజన కాంగ్రెస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బుర్ర శివకుమార్ గౌడ్,పబ్బు శేకర్ గౌడ్,బండి రాజు ముదిరాజ్,జిల్లా కార్యదర్శి గౌస్ ఖాన్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్,చింతల రాజు చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య గౌడ్,చౌట లింగం గౌడ్,నెల్లి గణేష్,గట్టు సాయి, మండల ప్రధాన కార్యదర్శులు వర్కాల రాము,మోట మహేందర్, ఆవుల రాజు,ఏలే మురళీకృష్ణ,పబ్బతి వెంకటేశం గౌడ్, సామకుర మధు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుకుంటుంది



## - రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్

చౌటుప్పల్ ఫిబ్రవరి 9(నిజం చెపుతాం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు.కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి,రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ,సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి,మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపికా కిషోర్ కుమార్,కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల,బొమ్మ కంటి జానయ్య,కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్,జువ్వి యాదయ్య,కరుణాకర్ అశోక్,సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య ఎర్నాం వెంకటేష్,జువ్వి దేవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్,బొమ్మ కంటి నరేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.

# ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి, పథకాలను ప్రజలకు వివరించాలి

## - పెద్ద కొండూరు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జిలు సందగళ్ల సతీష్ గౌడ్ మరియు ఆవుల యేసు



చౌటుప్పల్,ఫిబ్రవరి 9(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలంపెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్ద కొండూరు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జులు సందగళ్ల సతీష్ గౌడ్ ఆవుల యేసు లు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల సమన్వయకర్త ఇన్చార్జిగా సందగళ్ల సతిష్ గౌడ్ మరియ అవుల యేసు,పెద్ద కొండూరు మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డీ. మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు గూడూరు రామ్ రెడ్డీ,మాజీ సర్పంచ్ బద్దం పాండు రెడ్డీ,పిన్నిటి సత్తి రెడ్డి,కే.వెంకట్ రెడ్డి,గూడూరు నవీన్ రెడ్డి,పోలబోయిన ఐలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్ నుంచి బాలుడు ఆలస్యంగా వచ్చాడని తండ్రి కొట్టిన దెబ్బలకు మరణించిన బాలుడు



చౌటుప్పల్ ఫిబ్రవరి 9(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో తండ్రి చేతిలో కుమారుడు బలి అయిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన కట్ట సైదులు వృత్తిరీత్యా కూలీ పనులు చేసుకుంటూ చౌటుప్పల్ లోని బంగారుగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. అతనికి ముగ్గురు కుమారులు. చిన్న కుమారుడైన భాను ప్రసాద్(14) స్థానిక అన్న మెమోరియల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. తేదీ8 శనివారం రోజున అతను చదువుతున్న అన్న మెమోరియల్ స్కూల్లో ఫేర్ వెల్ పార్టీ జరగా,ఆ పార్టీకి భాను హాజరై రాత్రి 9:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు.అప్పటికే మద్యం తాగి ఉన్న బాలుడి తండ్రి సైదులు ఇంత ఆలస్యంగా ఎందుకు వచ్చావని బాలుని విచక్షణారహితంగా ఛాతిపై కొట్టడంతో బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే బాలుని స్థానిక ప్రభుత్వ దావఖానకు తీసుకెళ్లగా పరిశీలించిన డాక్టర్లు అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు.ఈ సంఘటనపై మృతిని అమ్మ కట్ట నాగమణి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత

## - బెల్ట్ షాపు నిర్వాహకునిపై కేసు నమోదు



చౌటుప్పల్,ఫిబ్రవరి 9(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం గ్రామానికి చెందిన పిట్టల నరసింహ ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మద్యం క్వార్టర్ సీసాలు కలిగియుండి వచ్చిపోయే వారికి అధిక మొత్తంలో అమ్ముతూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్టుగా పోలీసు వారికి నమ్మదగిన సమాచారం రాగా,అతనిని పట్టుబడి చేసి అతని వద్ద నుండి సుమారు 5వేల రూపాయలు విలువ గలిగిన మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లుగా స్థానిక పోలీస్ స్టేషన్ చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపారు.అతనిపై కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంబిస్తున్నామని తెలియజేశారు.

# ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆజ్జు భాయ్..



చందుర్తి ఫిబ్రవరి 9(నిజం న్యూస్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా వేములవాడ టీ న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు... ఆదివారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మూడు జిల్లాల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మీడియా అకాడమి తొలి ఛైర్మెన్, టి యు డబ్ల్యూ జెరాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ హాజరయ్యారు... ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులను ఏకాగ్రీవంగా నియమించారు... ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందుర్తి వాస్తవ్యులు వేములవాడ టీ న్యూస్ జర్నలిస్ట్ అజ్జు భాయ్ నియామకం కావడంతో పలువురు జర్నలిస్టులు చందుర్తి మండల ప్రజలు, హర్ష వ్యక్తం చేశారు...

# కుంభమేళాకు మూడు బస్సులు ప్రారంభం..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 9:- కాకినాడ డిపో నుండి ఆదివారం ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్లో జరుగుతున్న మహా కుంభమేళాకు రెండు స్టార్ లైనర్ బస్సులు, ఒక సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సును జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సులు కాకినాడ నుండి బయలుదేరి భువనేశ్వర్, పూరి, కోణార్క్ మీదుగా ప్రయాగ్ రాజ్ చేరుకుని అక్కడ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు పూర్తి అయిన పిదప తిరుగు ప్రయాణంలో వారణాసి, గయా, బుద్ధగయ క్షేత్రాలు చూపించి తిరిగి ఫిబ్రవరి 16న కాకినాడకు చేరును. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కే ప్రభాకర్ రావు, పిఆర్ఒ సిహెచ్ వెంకటరాజు యూనియన్ నాయకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


# జగనన్న కాలనీల అవినీతిని నిగ్గు తేల్చేది ఎవరు?

## - భూములు ఇచ్చిన అసలైన రైతులు బయటికి వస్తారా?
## - వచ్చింది చాలులే మనకెందుకు అని కూర్చుంటారాలి?

ఆదోని ఫిబ్రవరి 09 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఎకరాల భూములు సేకరించి కోట్లాది రూపాయలు ఖర్చు చేసింది ఆ స్కీములో రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలు జరిగాయని వాటిపైన పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ముఖ్యంగా ఆదోనిలో గత ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించడానికి సుమారు 25 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 60 మంది రైతుల నుండి178 ఎకరాలు భూమిని సేకరించిందని ఆ భూకొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగిందని ఓప్రభుత్వ అధికారి ద్వారా రైతులచే బలవంతంగా ముందస్తు ఒప్పందాలు చేసుకునేలా ఒత్తిడి చేసి. రైతులకు ?5 లక్షలు ఒక్కో ఎకరానికి మాత్రమే పరిహారంగా ఇవ్వబోతున్నట్లు తప్పుదోవ పట్టించి, వారు ప్రభుత్వం నిర్ణయించిన అసలు రేటు ?13 లక్షలు నుండి ?23 లక్షలు వరకు ఉన్న విషయం తెలియకుండా చేసి అధికారికంగా భూమిని ఎక్కువ ధరకు సేకరించి తర్వాత, మిగిలిన సుమారు 15 కోట్ల రూపాయలు మొత్తాన్ని అక్రమంగా మళ్లించడానికి కుట్ర పన్ని, రైతులను తీవ్రంగా మోసం చేశారని వారికి 5 లక్షలకు మాత్రమే డబ్బులు చెల్లించి ప్రభుత్వానికి 13 నుండి 23 లక్షల వరకు చూపించి మిగిలినటువంటి సొమ్మును అక్రమార్కుల ద్వారా పక్కదారి పట్టించి రైతుల నోట్లో మట్టి కొట్టారని వీటిపైన విచారణ చేపట్టాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సుమారు 35 మంది పేర్లతో సహా రాసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన విషయం తెలిసిందే అయితే ఈ వ్యవహారంపై స్పందించిన వైసీపీ నాయకులు ఆదివారం విలేకర్ల సమావేశంలో తమకు ఎలాంటి సంబంధం లేదని ఆధారాలతో నిరూపిస్తే మేము దేనికైనా సిద్ధమని కేవలం మా యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం తప్పని మీ దగ్గర ఎవరైనా రైతులు వచ్చి ఫిర్యాదు చేసి ఉంటే మేము దేనికైనా సిద్ధమని మీరు తప్పుడు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని గడిచిన 8 నెలలుగా అనేక అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పై పార్థసారథి పైన ఆగ్రహం వ్యక్తం చేశారు ఏది ఏమైనప్పటికీ ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్న ప్రధానమైనటువంటి కూటమి పార్టీ నాయకులు మాత్రం నోరు మెదపడం లేదని గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రశ్నించడం లేదని విమర్శలు వినిపిస్తున్నారు ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం లో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరిగింటే బాధిత రైతులు నిజంగా ముందుకు రావాల్సినటువంటి ఆవశ్యకత ప్రస్తుతం ఎంతైనా ఉంది గతంలోనే విజిలెన్స్ అధికారులు సైతం భూములు కేటాయించిన రైతుల నుండి విచారణ కూడా చేపట్టారు అయినప్పటికీ ఈ స్కామ్ లో ఆసమయంలో ప్రజల ఫిర్యాదులను దాచిపెట్టి, నిధులను దారి మళ్లించి, రైతులకు రావాల్సిన న్యాయమైన పరిహారాన్ని దోచుకోవడం జరిగిందని ఆధారాలతో నిరూపించలేకపోయారని ప్రచారం జరిగింది ముఖ్యంగా రైతులు తమకు అందిన పరిహారంతోనే సంతృప్తికరంగా ఉన్నారనే ఆలోచన సైతం వ్యక్తపరుస్తున్నారు అయితే జగనన్న కాలనీ ఏర్పాటు విషయంలో రైతులకు ముందస్తు సమాచారం లేకపోవడంతో వైసిపి నాయకులు ప్లాన్ తో రైతుల దగ్గర తక్కువ ధరకే భూములను మాట్లాడి ప్రభుత్వం నుండి లక్షల రూపాయలు పక్క దారిని పట్టించారనే ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి అయితే ప్రభుత్వం నష్టపరిహారం







నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది ఒప్పందం ప్రకారం మాట్లాడుకున్న మిగిలిన డబ్బును ఇవ్వకుండా కొందరు రైతులు ఎదురు తిరిగారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది అయినప్పటికీ గత ప్రభుత్వంలో బెదిరించి మరి వసూలు చేసినట్లు అప్పట్లో బయటికి పొక్కింది కొంతమంది రైతులు భయపడి బయటికి చెప్పుకోలేకపోయారని విమర్శలు వినిపించాయి ఏది ఏమైనప్పటికీ జగనన్న కాలనీ భూ అక్రమాల్లో జరిగిన అవినీతిని బయటికి రావాలంటే బాధిత రైతులు బయటికి వచ్చి నిజంగా మాకు అన్యాయం జరిగింది అని గొంతెత్తి మాట్లాడితే అప్పుడు అవినీతి పాలకుల బాగోతాలు బయట పడతాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు ఒకవేళ బాధిత రైతులు భయపడి బయటికి వస్తారా రారా అన్న సందేహాలు కూడా ఉన్నాయి ఏది ఏమైనప్పటికీ బాధిత రైతులు బయటికి వస్తారా రారా అన్నది వేచి చూడాలి మరి

# మాజీ సైనికుల సమావేశంలో తాండ్ర సాంబశివరావు

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అధ్యక్షతన సాదారణ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్ల మంద ఖర్చులు, జమాలు మరియు నిల్వలు గురించి వివరించారు. అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సంఘాల మద్దతు తో ఏర్పడబోతున్న వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క ప్రాముఖ్యతను మరియు ఎన్నిక ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పాటు యొక్క ఆవశ్యకతను వివరించారు. సభ్యులు అందరూ ముక్త కంఠంతో వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ఏర్పాటును స్వాగతించి, సంపూర్ణ మద్దతు తెలియ జేశారు. పలు రకాల సంక్షేమ విషయాలపై చర్చించుకున్న అనంతరం, తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం హైదరాబాద్ లో ఉండవలసి రావటం వలన అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బాధ్యతలకు రాజీనామా చేసిన సయ్యద్ అఖిల్ స్థానాన్ని భర్తీ చేయుటకు ఎన్నిక జరపాలని నిర్ణయించగా, సభ్యులు అందరూ ఏకగ్రీవంగా సీనియర్ మాజీ సైనికులు షేక్ కరిముల్లాను జనరల్ సెక్రటరీ గా ఎన్నుకోవటం జరిగింది. అదేవిధంగా బాపట్ల అసోసియేషన్ కు ముఖ్య సలహాదారులు గా సీనియర్ మాజీ సైనికులు లితోట దుర్గా రావు మరియు షేక్ నిజాముద్దీన్లను నియమించుకోవటం జరిగింది అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. అసోసియేషన్ లో జరుగు ప్రతి ఆర్థికపరమైన లావాదేవీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అసోసియేషన్ ఆడిట్ అధికారులు గా సీనియర్ మాజీ సైనికులు %జస్ట్రజ% కృష్ణా రావు మరియు మునిపల్లె శ్రీనివాసరావులను కూడా అందరి సమక్షంలో నియమించుకునట్లు ఎంపీటీసీ తాండ్ర తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో



ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బసీవి రెడ్డి, రుక్మధర రావు, పీట సారథి,గోపీకృష్ణ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# కన్స్ట్రక్షన్ లో వసులు చేస్తున్న సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికుల కే ఖర్చు చేయాలి

## - ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయలి
## - దేశవ్యాప్తంగా ఒకేలా పథకాలు అమలకే మార్చి 28 చలో ఢిల్లీని జయప్రదం చేయండి

కాకినాడ,ఫిబ్రవరి 9(నిజం ప్రతినిధి) : కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం నెలవారి సమావేశం ఆదివారం ఉదయం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ అన్నవరం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ %డ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు.ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ రంగంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని, గ్రామీణ పంచాయతీ పరిధిలో కన్స్ట్రక్షన్లో సెస్ వసూలు చేయాలని,1 శాతం సెస్ ను 2 శాతానికి పెంచాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు అమలు చేసే సంక్షేమ పథకాలు సాధారణ మరణం, యాక్సిడెంట్ క్లైమ్, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్ తదితర పథకాలను యధావిధిగా కొనసాగించాలని ,2019 నుండి భవన నిర్మాణ కార్మికులకు పొందవలసిన పథకాలన్నీ కోల్పోయామని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు ఒకే విధంగా పథకాలు అమలు చేయాలని మార్చి 28వ తేదీన చలో ఢిల్లీను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం మోడీ నిరంకుశ పాలనలో భవన నిర్మాణ కార్మికులకు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ మండలి ద్వారా వసూలు చేస్తున్న1 వన్ శాతం నిధులను సెంట్రలైజ్ చేయాలని కుట్ర పన్నుతుందని, దీనిని భవన నిర్మాణ కార్మికులు వ్యతిరేకించాలని, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ద్వారా సెస్ నిధులతో భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలు చేయాలన్నారు. కన్స్ట్రక్షన్ రంగంలో కోట్లాది రూపాయల మిగుల సంపాదన కై ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి వారిచే పనులు చేస్తున్నారని, దీనివల్ల ఆంధ్ర ప్రజలుగా ఉపాధి కోల్పోతున్నామని, అందుకే మొదట



ప్రాధాన్యతగా ప్రాంతీయ కార్మికులకు కల్పించాలని, లేకుంటే ఇతర రాష్ట్ర కార్మికులను వ్యతిరేకిస్తామని, త్వరలో కూలి రేట్లు, కాంట్రాక్ట్ రేట్లు, నిర్ణయించి వెల్లడిస్తామని, నిర్మాణ కన్స్ట్రక్షన్ కార్మికులను ఐక్యపరిచి కన్స్ట్రక్షన్ రంగంలో కోట్లాది రూపాయల సంపాదిస్తూ కార్మికులకు మొండిచేయి చూపిస్తున్న వారందరికీ తగిన గుణపాఠం తెలియజేస్తామని, ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లుశేఖర్, శివ, అర్జున్ రావు, సతీష్, చిన్ని, వెంకన్న యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీకి వాకర్స్ కృతజ్ఞతలు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 9 :-బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని కరోనా సమయంలో నగరపాలక సంస్థ సిబ్బంది మూసివేయడం జరిగిందని దానిని తిరిగి తెరిపించాలని వాకర్స సంఘం కోరగా దానిపై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి తిరిగి వాకర్స్ సంఘానికి అప్పగించినందుకు స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీకి కృతజ్ఞతలు తెలుపుతూ వాకర్స సంఘ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. బోటు క్లబ్ ఉద్యానవనంలో నగరవనాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే నానాజీని కోరుతూ తీర్మానించింది. బోటు క్లబ్ పార్కులో నెలకొన్న చెరువులో ప్లాస్టిక్ వ్యర్థాలు వెయ్యరాదని, మొక్కలు తుంచరాదని, పువ్వులు కోయరాదని ,వాకింగ్ ట్రాక్పై రన్నింగ్ చేయరాదని కోరుతూ ఫ్లెక్స్ లు ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించినట్లు కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ తెలిపారు. సంఘ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులు బిహెచ్ రామకృష్ణంరాజు, కోశాధికారి పివి రాఘవరావు, ఉప కార్యదర్శి రామం, సభ్యులు యనమల రామం ,పివి రమణ,



ప్రసాద్ నాయుడు, శ్రీరామరాజు, నాగేశ్వరరావు, వను%శీ% సత్యనారాయణ, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తెలుగుదేశం పార్టీ బాపట్లమహిళా టీం మొక్కు తీర్చే కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం) కులమతాలకు అతీతుడు, ప్రజలు ,కార్యకర్తలకు భరోసా కల్పించే గొప్ప నాయకుడు బాపట్ల ఎమ్మెల్యే .తెలుగుదేశం పార్టీ గెలిచిన తర్వాత మెక్కు తీర్చుకుంటానన్నా కార్యకర్తల కోరిక మేరకు బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు వారితో కలిసి ప్రసిద్ధిగాంచిన నాగపట్నం దగ్గర వేళంగి మాత పుణ్యక్షేత్రాన్ని సందర్శించటం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లం జీవన్ ,కూచిపూడి జాషువా , మరియు మహిళా టీం గత2024 సంవత్సరం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు అరెస్ట్ సమయంలో ,చంద్రబాబు విడుదల కావడంతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని బాపట్ల ఎమ్మెల్యేగా వేగశన నరేంద్ర వర్మ రాజు గెలవాలని వారు మొక్కుకొనగా విషయం తెలుసుకొని వారితో పాటు వేళంగి మాత గుడిని, ఎమ్మెల్యేనరేంద్ర వర్మ రాజు సందర్శించటం జరిగింది ఈ కార్యక్రమంలో బాపట్ల మహిళా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ, కావూరు శ్రీనివాస్ రెడ్డి, నాని, కూచిపూడి ఝాన్సీ రాణి, వేమవరపు సుజాత, నజ్మ, లుదియా, ఆనంద్ బాబు,షన్ను ,జయ పాల్గొన్నారు

## తాపీ మేస్త్రిల్ల సమస్యల పరిష్కారం కై అహర్నిశలు కృషి చేస్తా

**- తాపీ మేస్త్రిల్ల సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ అభ్యర్థి మర్క సాంబయ్య.**



తొర్రూరు ఫిబ్రవరి 09(నిజం చెప్పుతాం)తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా నన్ను గెలిపిస్తే కార్మికుల సమస్యల పరిష్కారం కై శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తాపీ మేస్త్రీల సంగం అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి మర్క సాంబయ్య అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్మాణం చేసే పెద్ద పెద్ద భవనాల కాంట్రాక్ట్ పనులను సివిల్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పకుండా తాపీ మేస్త్రీలు గా కొనసాగుతున్న వారికే లైసెన్సులు ఇచ్చి వారితోనే పని చేయించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి... తాపీ మేస్త్రీల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని అన్నారు. సోమవారం నిర్వహించే తొర్రూరు మండలం తాపీ మేస్త్రీల సంఘం ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని తాపీ మేస్త్రి లను కోరారు.

## మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి కార్యకర్తలు బి. జే. పి లో చేరిక



**- వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 9(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ గారి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అనే లక్ష్యంతో పనిచేస్తున్న మోదీ గారి పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలనుండి నాయకులు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ డా ఎంగోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుత్తురు విష్ణు, బుట్టి రాజు, పాశం రాజేందర్, తుత్తురు శ్రీకాంత్, తుత్తురు రాజు, తుత్తురు ప్రవీణ్,బుసారి నరేష్, పాశం శ్రీకాంత్ అను వీరిని భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.... దేశ ప్రధాని యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువభారత్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలి అని అన్నారు యువతను రాజకీయాలలో ప్రోత్సహిస్తూ రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పని చేస్తున్న నరేంద్ర మోడీ గారికి వెంట యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం 21వ, 22 బూత్ ల అధ్యక్షులు పొగాకు విగ్నేష్ , పొగాకు దేవేందర్ గ, మహ్మదాపురం ముదిరాజ్ సంఘ డైరెక్టర్ తాడబోయిన రాజయ్య , కోటగిరి రాజ్ కుమార్ , పొగాకు రాజేంద్రప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నోటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే మన శరీర ఆరోగ్యం మరింత పదిలం: డా అడ్డాల

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 9:-స్థానిక రమణయ్యపేట వద్ద కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన జాతీయ దంత క్షయ నివారణ దినోత్సవం సంధర్భంగా మన దంత ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహన కల్పించి , దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు .ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" నోటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే మన శరీర ఆరోగ్యం మరింత పదిలంగా ఉంటుందని అన్నారు.ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి నెల 9 వ తేదీన జాతీయ



దంత క్షయ నివారణ దినోత్సవం జరుపుకుంటామని,ఈ సంధర్భంగా ప్రజలందరికీ నోటి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ప్రతి ఒక్కరూ రోజుకి రెండు సార్లు మంచి టూత్ పేస్ట్ తోటి బ్రష్ చేసుకోవాలని ,ఏదైనా ఆహారం తీసుకున్న తరువాత నోరు శుభ్రంగా పుక్కిలించాలని,మనం తీసుకున్న ఆహార పదార్థాలు దంతాల పైన పేర్కొనకుండా చూసుకుంటే దంతక్షయాన్ని నివారించుకోవచ్చని అన్నారు .ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి ,డా సిరాజ్, అడబాల రత్న ప్రసాద్ ,నిమ్మకాయల వెంకటేశ్వర రావు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకృతి యోగా సెంటర్ ఘనంగా ప్రారంభోత్సహించారు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 9:-ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా జీవనం సాగించా లంటే ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పేర్కొన్నారు.మాధవపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన పకృతి యోగా సెంటర్ ప్రారం బోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి స్థానిక పెద్దలు విత్తనా ల వెంకటరమణ అధ్యక్షత వహించగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి పకృతి యోగా సెంటర్ను ప్రారంబించారు. ఈసందర్భంగా యోగా గురువు వాసంశెట్టి వీరబాబును తలాటం హరీష్ సాలువా కప్పి జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. అదేవిదంగా కార్యక్రమంలో పాల్గొన్నా అతిథులు తలాటం హరీష్, ఫణీంద్ర, అర్జున్, జగదీష్, విత్తునాల వెంకటరమణ, మేడిశెట్టి నానీ- -ప్రసాద్ లను



యోగా గురువు వీరబాబు దంపతులు సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భం అతిధులు తలాటం హరీష్, అర్జున్, వెంకటర మణ, వీరబాబులు మాట్లాడుతూ నిత్యం



యోగా సాధన చేయడం ద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చున్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# సర్వస్వమును విద్యాభివృద్ధికి అర్పించిన త్యాగశీలి నాయకర్..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 9:-స్థానిక జగన్నాథపురం శ్రీ ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు వ్యవస్థాపకులు మహాదాత శ్రీ మల్లాడి సత్యలింగం నాయకర్ 110వ వర్ధంతి ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు వంశ పారంపర్య ధర్మకర్త మరియు ఛైర్మన్ మల్లాడి కార్తీక్ నాయకర్ మాట్లాడుతూ స్ఫూర్తి ప్రదాత నాయకర్ అని, ఆయన విద్యాభివృద్ధికి తన సర్వస్వమును త్యాగం చేసిన త్యాగశీలి నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యం.యస్.యన్ చారిటీస్ సహాయక కమీషనర్, కార్యనిర్వహణాధికారి మరియు కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి, మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మహా దాత నాయకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో పూర్వపు ధర్మకర్తల మండలి సభ్యులు పొన్నమండ విజయకుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉషారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం, ప్రాథమిక పాఠశాల బి.గంగాధరరావు, వేద గురువు ఎన్.టి.వి అవధాని, జి. క్రాంతివీర్, కె.ఎన్ శ్రీనివాస్, వంశి, చంద్ర మౌళి, రాంబాబు, పూర్వ విద్యార్థులు ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ ముళ్ళపూడి నాగేశ్వరరావు, రావుల శ్రీరాం,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాలు, వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...**

ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు నిర్వహించినమహాదాత మల్లాడి సత్యలింగం



నాయకర్ నృత్య నివాళి అలరించింది. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ నాట్యాలు, జానపద నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

# యజ్ఞ హాస్పటల్ ద్వితీయ వార్షికోత్సవం

**- పురస్కరించుకొని జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం విజయవంతం**

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్లలోని యజ్ఞ హాస్పటల్ స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, బాపట్ల జిల్లాలోని జర్నలిస్టులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం స్థానిక బాపట్ల విజయలక్ష్మిపురం రోటరీ క్లబ్ లో ఘనంగా జరిగింది.ఈ వైద్య శిబిరంలో రక్తపరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ వంటి సేవలను జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉచితంగా పొందారు. పెద్ద సంఖ్యలో



జర్నలిస్టులుఈఅవకాశాన్నివినియోగించుకున్నారు. యజ్ఞ హాస్పటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, "సమాజానికి సేవ చేసే జర్నలిస్టుల ఆరోగ్యం కూడా ముఖ్యమే. వారికి మేము మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.ఈ ఉచిత వైద్యశిబిరాన్నివిజయవంతంగానిర్వహించేందుకు సహకరించిన మండలి సభ్యులు, వైద్య నిపుణులు, హాస్పటల్ సిబ్బంది, రోటరీ క్లబ్ ప్రతినిధులు అందరికీ యజ్ఞ హాస్పటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తోంది ఈ విధంగా కార్యక్రమం నిర్వహించడం పట్ల బాపట్ల జర్నలిస్టులు హృదయపూర్వక అభినందనలు యజ్ఞ హాస్పిటల్ కి తెలియజేయడం జరిగింది

# బీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు నూతన గృహ ప్రవేశానికి హాజరైన బీసీ సంఘం నాయకులు

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 9(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు నూతన గృహ ప్రవేశానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ముఖ్య సలహాదారులు డాక్టర్ పి గోపాల్, డాక్టర్ వియం జయుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, వలస రామ్మూర్తి, మోర్తాల రామరాజ్, నియోజకవర్గ మహిళా నాయకురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కట్టమైసమ్మ తల్లీ గుడిని ప్రజల సహకారంతో నిర్మించుకుందాం

**-సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

బయ్యారం:ఫిబ్రవరి. 09.(నిజం చెపుతాం)మండలంలోని బయ్యారం పెద్ద చెరువు కట్టపై గత కార్తీకమాసంలో,కొంత మంది వ్యక్తులు గుప్తనిధుల కోసం కోట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమని, ఎమ్మెల్యే, ప్రజల సహకారంతో గుడిని పునర్నిర్మించుకుందామని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని బయ్యారం పెద్ద చెరువు కట్ట మైసమ్మ విగ్రహం పరిసర ప్రాంతాలను మండల రైతులు,నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిర్మించుటకు ఎమ్మెల్యే, మండల ప్రజలు సహకారం తీసుకొని పెద్ద చెరువు కట్ట మైసమ్మ గుడి కి పూర్వవైభవం తెచ్చేలా కట్ట మైసమ్మను గుడిని నిర్మించుకొని ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు కట్ట మైసమ్మ భక్తులు,మండల పురోహితులు, తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి తలంబ్రాల (వడ్ల) శోభాయాత్ర...

- రాములవారి తలంబ్రాల (వడ్ల) శోభాయాత్ర...బయ్యారం: ఫిబ్రవరి. 09.(నిజం చెపుతాం )భద్రాద్రి రాముడికి ప్రతి ఏటా సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారు చేయుటకు శ్రీరామ భక్తులు సర్వసన్నద్ధమై భక్తి శ్రద్ధలతో తలంబ్రాలను తయారు చేస్తారు.దానిలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి నుండి భద్రాద్రి రాముడికి ప్రత్యేక నిర్వహణలో సాగు వడ్లను తీసుకువచ్చి,భక్తిశ్రద్ధలతో, తలంబ్రాలను ప్రతి సంవత్సరం తయారు చేయడం జరుగుతుందని,రామాలయ అర్చకుడు సుదర్శన చార్యులు ఆదివారం తెలిపారు.వడ్లను గోటితో వొలిచి తలంబ్రాలను శుద్ధ కరణతో శ్రీరామ,జయ రామ, నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని రామ భక్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక కమిటీ సభ్యులు పెద్దినేని వెంకటేశ్వరరావు,కృష్ణ రెడ్డి, కొల్లా వెంకటేశ్వరావు,సత్తిబాబు,తిరుపతి,వైఎస్ దంపతులు, పగడాల శ్రీనివాస్,సుమన్,జంపన్న,ఎల్లవుల మల్లయ్య, కొల్లా బోస్, చందా రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎర్రబెల్లి విమర్శలు హాస్యాస్పదం

**- తొర్రూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్**

తొర్రూరు ఫిబ్రవరి 09 (నిజం చెప్పుతాం)ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి ఎర్రబెల్లి విమర్శలు హాస్యాస్పదమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..... మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోవడంలేదని, అభివృద్ధి చేసే వారిపై అక్కసు వెలగక్కుతున్నాడని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారికి పేరు దక్కవద్దని ఎర్రబెల్లి కుట్రలు పన్నడం సిగ్గుచేటన్నారు. రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సాయం పెంపు, వరికి బోనస్ అందించి అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, అన్నదాతను ఆదుకోవడం గులాబీ నాయకులకు ఇష్టం లేదన్నారు. ఢిల్లీ ఎన్నికలకు , కాంగ్రెస్ కు ముడిపెట్టి ఎర్రబెల్లి మాట్లాడటం సరికాదని, గల్లీలోనే మట్టి కరిచిన దయాకర్ రావు ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కల్వకుంట్ల కవిత వల్లే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోయిందని గుర్తుంచుకోవాలన్నారు.కర్కాల గ్రామానికి వెళ్లి కాలువలో నీళ్లు వదలడం లేదని మొసలి కన్నీరు కారవడం మానుకోవాలని, రైతులకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తుందని తెలిపారు. కర్కాలలో చెక్ డ్యామ్ నిర్మించే క్రమంలో రైతు భూమి పోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఎర్రబెల్లికి విన్నవిస్తే పట్టించుకోని చరిత్ర ఆయనదన్నారు. పదేళ్ల ప్రజలను అరిగోసపెట్టిన గులాబీ నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి,యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అభిరాం నాయక్,పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్, జాటోత్ సంతోష్,మేఘ్యా నాయక్, నల్లమాస మహేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు రోహిత్ కుమార్,గద్దల పరుశురాములు, నాయకులు మహమ్మద్ జలీల్, యనమల్ల శ్రీనివాస్, హేమంత్ నాయక్, చీకటి రమేష్ గౌడ్, ఉమగాని సంపత్,ఆకుల రవి, యూత్ నాయకులు త్యాగరాజు, మని,భవంతి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# అనాథ బిడ్డలకు అండగా నిలవాలి...

**- బాల వికాస ప్రోగ్రాం మేనేజర్ లతాప్రతాప్**

తొర్రూరు ఫిబ్రవరి 09 (నిజం చెప్పుతాం)అనాథ బిడ్డల అభ్యున్నతికి సమాజం అండగా నిలవాలని బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్ కోరారు. జన వికాస ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం అనాథ పిల్లలకు దాతల సహకారంతో నిత్యవసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా లతా ప్రతాప్ మాట్లాడుతూ.... అనాథ బిడ్డలకు ఆపన్న హస్తం అందించాలని, వారు సమాజంలో గౌరవంగా బ్రతికేలా చేయూత అందించాలన్నారు. వారి సంక్షేమం, విద్యాభ్యాసం, అభ్యున్నతికి దాతలు సహకారం అందించాలని కోరారు. తొర్రూరు డివిజన్ లోని 25 మంది అనాథ బిడ్డలను గుర్తించి వారి యోగక్షేమాల బాధ్యతను బాలవికాస నిర్వహిస్తుందన్నారు. తల్లిదండ్రులు లేకున్నా వారికి అండగా సమాజం ఉందని గుర్తు చేయడం కోసమే పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు జన వికాస, బాలవికాస ల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సమాజ పురోగతికి దోహదపడతాయన్నారు దాతలు ఎన్నమనేని శ్రీనివాసరావు, మాధవి, వెంకటేశ్వర్లు నిత్యవసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వై. రమ, ఎం. రమ, శైలజ, శోభ సరిత సుకన్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారు

**- 41వ రోజు శివ మండల దీక్ష ధరించిన**
**- తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ**

తోరూర్ ఫిబ్రవరి 09 (నిజం చెప్పుతాం)ఈ విశ్వానికి సృష్టికర్త అయిన పరమశివుని స్మరిస్తూ భక్తితో భక్తులు శివదీక్ష ధరిస్తారని తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ అన్నారు.తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ 41వ రోజు శివ మండల దీక్ష ధరించిన సందర్భంగా ఆదివారం వారి నివాసంలో శివ పటం పూజ నిర్వహించారు.గురుస్వాములైన నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు వారితో పూజ కార్యక్రమలు నిర్వహించారు.ఈ సంద్భంగా గురుస్వాములు నర్కుటి అబ్బ స్వామి,టేకు సమ్మయ్యలు మాట్లాడుతూ....తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఉమ్మడి రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ 41వ రోజు శివ మండల దీక్షను నిర్వహించారని తెలిపారు.శివదీక్ష వ్యవధి 21 రోజులు అర్ధమండలం,41 రోజులు మండలం,108 రోజులు మహా మండలం అని అన్నారు.భక్తులు పైన పేర్కొన్న శివ దీక్ష మండలాన్ని అనుసరిస్తారనీ తెలిపారు.మహా శివదీక్షన తీసుకున్నప్పుడు వారికి అపారమైన సానుకూల పరిస్థితులు సిద్ధి,మోక్షం లభిస్తాయని ఒక నమ్మకం అని పేర్కొన్నారు.పస్తం సాంబ మాట్లాడుతూ. శివ పటం పూజ విజయవంతం చేసిన గురుస్వాములకు శివ స్వాములకు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో తొర్రూర్,దాట్ల,దంతాలపల్లి,రేపోని శివ స్వాములు పాల్గొన్నారు.



# ప్రయాణికుల నుండి అడ్డగోలుగా దోచుకుంటున్న దుకాణాదారులు

**- హనుమకొండ బస్టాండులో ఒక బిస్కెట్ ధర ఎంఆర్పి 10 రూపాయలు అమ్మేది 20 రూపాయలు**
**- పట్టించుకోని బస్టాండ్ అధికారులు**

09 ఫిబ్రవరి 2025, హనుమకొండ (నిజం న్యూస్ ): సాధారణంగా మనము మనం గమ్యానికి చేరడానికి ఒక బస్సు కొరకు బస్టాండ్ లో వేచి చూస్తాము అందుకు ఆకలిగా అయితే టైంపాస్ గా దుకాణంలో ఏదైనా తిను బండారాలు కొని తినుకుంటూ కూర్చుంటాము అలాంటి బస్టాండులోనే ప్రయాణికుల అవసరాలను తెలుసుకొని ఎమ్మార్పీ ధర కంటే రెట్టింపు ధరలతో తిను బండారాలను అమ్మడం హనుమకొండ బస్టాండ్ లో చోటు చేసుకుంది ఇష్టరాజ్యంగా నడుపుతున్న దుకాణం మిఠాయిల షాపు ఎమ్మార్పీ రేట్ల కంటే రెట్టింపురేట్లతో అమ్ముతూ ప్రయాణికుల నుండి అడ్డగోలు దోపిడీ చేస్తున్నారు. పాపం ప్రయాణికులు ఎమ్మార్పీ రేటు చూడకుండానే దుకాణదారులు ఎంత చెప్తే అంతకు తీసుకొని తినే పరిస్థితి ఉంటుంది కావున అమాయకులను చూసి ప్రయాణికుల నుండి అడ్డగోలుగా దోపిడీ చేయడం హనుమకొండ బస్టాండులో జరుగుతుంది. ఒక పేద వ్యక్తి పది రూపాయలతో ఏదైనా కొనుక్కోవాలని అనుకున్న తినే వస్తువు రాని పరిస్థితి ఏర్పడుతుంది. కావున హనుమకొండ బస్టాండ్ డిపో అధికారులు వాటిని పరిశీలించి, అధిక ధరలతో అమ్మిన వారిపై చర్యలు తీసుకోని ప్రయాణికులను ఆదుకోవాలి.



## మణుగూరు ఎక్స్ ప్రెస్ హాల్టింగును పునరుద్ధరించాలనివినతి పత్రం

గార్ల, ఫిబ్రవరి 10, నిజం న్యూస్:దాదాపు రెండు సంవత్సరముల నుండి మణుగూరు ఎక్స్ప్రెస్ హాల్టింగ్ ను యధా తదంగా పునరుద్ధరించాలని, కంటిన్యూ కొనసాగించాలని,నిలివి వేత ఆర్డర్ ను రద్దు పరచాలని,రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు,గార్ల మండల బిఆర్ఎస్ నాయకులు, కలిసి పూర్తి వివరాలు తెలియజేసి, పానుగంటి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బుడిగ మురళి గౌడ్,తదితరులు కలసి హైదరాబాదులో వినతిపత్రం సమర్పించి నైనది.



## 12న మంత్రి సీతక్క పర్యటనను విజయవంతం చేయండి

**- టిపిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి..**

మాడ్గుల ఫిబ్రవరి 09 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం లోని అందుగుల, ఇర్విన్,కొల్కులపల్లిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమలాకు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క,ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ్ రెడ్డి ఈనెల 12న మాడ్గుల మండల పర్యటనకు వస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కార్యక్రమాలను విజయవంతం చేయగలరని పీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మండల మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ మిద్దె రాములు, రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, మసున విష్ణు,మహేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తుంగతుర్తి ఫిబ్రవరి 9 నిజం చెపుతాం తుంగతుర్తి మండల ఆర్యవైశ్య భవన నిర్మాణ నూతన కమిటీ ఆదివారం రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరిగంటి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు ఓరుగంటంతయ్య అధ్యక్షతన సంఘం సభ్యులచే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.భవన నిర్మాణ కమిటీ నూతన అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్ ప్రధాన కార్యదర్శిగా తల్లాడ కేదారి కోశాధికారిగా బుద్ధా వీరన్న సహాయ కార్యదర్శులుగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ తల్లాడ శ్రీనివాస్ గుమ్మడవెల్లి సోమన్న ఓరుగంటి శ్రీనివాస్, మా శెట్టి వెంకన్న గోపారపు సత్యనారాయణ బండారు శేషయ్య శర్విరాల మల్లయ్య బుద్ధ అంజయ్య లను ఎన్నికల అధికారి తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవ నియమాయకం జరిగింది. భవన నిర్మాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న బండారు దయాకర్ బండారు నాగన్న ఓరుగంటి సుభాష్ తల్లాడ నారాయణ అంబరీష కృష్ణమూర్తి తల్లాడ శ్రీను రమేష్ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



# స్పందనకు వందనం



మాడ్గుల ఫిబ్రవరి 09 (నిజం చెపుతాం) :మాడ్గుల మండలం ఇర్విన్ లొ పోచమ్మ గడ్డ ఎస్సీ కాలనీ లొ గత నెల రోజుల నుండి విద్యుత్ లోఓల్టేజ్ తో ఇండ్లలో బల్బులు వెలుగక చీకటిలో జీవనం సాగిస్తున్నారని విద్యుత్తు అధికారుల దృష్టికి నిజం పత్రిక తీసుకుపోగా సమస్యపై స్పందించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన విద్యుత్ ఏఇ శ్రీనివాసరావుకు,విద్యుత్ సిబ్బందికి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన నిజం పత్రిక యజమాన్యానికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల బోనస్ డబ్బుల చెల్లింపులో ప్రభుత్వం విఫలం

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 9 నిజం చెపుతాంకాంగ్రెస్ ప్రభుత్వం సన్న దాన్యానికి క్వింటా కు 500బోనస్ చెల్లిస్తామని చెప్పి ఐకెపి కేంద్రాల్లో కాంటాలు వేసి మిల్లులకు పంపారు.. దాదాపు రెండు నెలలు పూర్తి కావస్తున్నప్పటికి 80%శాతం మందికి ఇప్పటి వరకు బోనస్ చెల్లించ లేదని అన్నారు. తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ. రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇండ్లు. ఆసరా పెన్షన్ లు.. మొదలగు సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం చెప్పేబుటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. పూర్తిగా ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయారని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం రైతులు ప్రజలు చెప్పాలని ఆయన కోరారు



# ఉచిత వైద్య శిబిరం

గరిడేపల్లి,ఫిబ్రవరి 09(నిజం చెపుతాం) ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబ్షాపురం గ్రామంలో ఆర్ఎంపి కిరణ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల శ్రీ గంగోత్రి హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.మహేష్ మాట్లాడుతూ బీపీ షుగర్ థైరాయిడ్ ఉన్న వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అవసరమైన వారికి బిపి షుగర్ టెస్ట్ చేసి, మందులు ఉచితంగా ఇచ్చారు. కార్యక్రమం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ మహేష్, ఉమ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, పద్మ, వేణు, చందు, సైదులు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ ఎంపిక

## - చైర్మన్ గా వీరమళ్ళ రమేష్



గరిడేపల్లి ఫిబ్రవరి 9(నిజం చెప్పుతాం) మండల కేంద్రమైన గరిడేపల్లి లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం కమిటీ చైర్మన్గా, శాశ్వత గురుస్వామి వీరమల్ల రమేష్ గురుస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రోజు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ శాశ్వత గురుస్వామి వీరమల్ల రమేష్ గురుస్వామి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో గుంటూరు రాము, బొంత సైదిరెడ్డి, ఎడవెల్లి వెంకటరెడ్డి, ఓరుగంటి వీరస్వామి, యడవల్లి శ్రీనివాసరెడ్డి, కర్నె లక్ష్మీనారాయణ, కడియం సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు కు డాక్టర్ బొడ్డుపాటి దాసు మరియు అధికారులు సమక్షంలో గొప్ప సన్మానం



తల్లాడ ఫిబ్రవరి 8 (నిజం చెప్తాం) ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు సమక్షంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసుకు అధికారుల సమక్షంలో మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులచే గొప్ప సన్మానం చేయడం జరిగినది యొక్క సన్మానం ముఖ్యం చట్టాలపై హక్కులపై ప్రజలలో తెలియజేసే విధంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ఫౌండర్ అండ్ సభ్యులు మరియు అధికారులు గుర్తించి సన్మానం చేయడం జరిగినది యొక్క సన్మానానికి ముఖ్య అతిథులు నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు శాంతి భాయ్ రుక్మిణి శ్రీనీలత సుస్మిత కిరణ్ కుమార్ కృష్ణకుమారి లిల్లమ్మ ఝాన్సీ రజియా మంగమ్మ మంగతాయి రమాదేవి జ్యోతి లక్ష్మి నరసింహారావు గురువయ్య స్వప్న రామకృష్ణ అను యాదవ్ శిరీష, కర్మిల తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

# పేరుకే పేదరాలు సహాయంలో దృతత్వారాలు

## - మానవత్వం చాటుకున్న కడు పేదరాలు ఆదెమ్మ



మధిర, ఫిబ్రవరి 9. నిజం చెపుతాం:అందుకే సృష్టిలో అమ్మ అర్థం చేసుకున్నంతగా ఎవరు అర్థం చేసుకోలేరు అని అంటాముదానికి నిదర్శనమే వరద బోయిన ఆదెమ్మ తనకే ఉండడానికి ఇల్లు లేదు ఇండ్లలో పాచి పని చేస్తూ తన తల్లిని పోషించుకుంటుంది అయినా కూడా అనాధ వద్దులాశ్రమంలో ఉన్న వాళ్ళని చూసి చలించిపోయి ఆమె ఆదరణ సేవా పౌండేషన్ లో ఉన్న వృద్ధుల కోసం 25 కిలోల బియ్యం బ్యాగుని అందించి దృతత్వాన్ని చాటుకుంది ఆదరణ సేవా ఫౌండేషన్ వ్యవస్థకురాలు నిస్సి బియ్యం అందజేసిన ఆదమ్మకి ధన్యవాదాలు తెలియజేశారు, ఆదెమ్మ చేసిన సహాయానికి, పలువురు అభినందనలు తెలియజేశారు

# గోపయ్య సమేత తిరుపతమ్మ స్వాముల పెనుగంచిప్రోలు పాదయాత్ర



తిరుమలాయపాలెం ఫిబ్రవరి 9 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో గత 41 రోజుల నుండి తిరుపతమ్మ మాలాధారణ చేసిన స్వాములు మండల కాల పూజ అయిపోయిన తదనంతరం తమ గ్రామం లో ఇరుముడి మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకుని అక్కడ నుండి పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నేలిచి ఉన్న ఉన్న గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధానం పెనుగంచిప్రోలు నందు తమ ఇరుముడి మహోత్సవ ని విరమణ చేస్తారు ఆ కార్యక్రమంలో భాగంగానే శనివారం రాత్రి జల్లేపల్లి నుండి పెనుగంచిప్రోలు కు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానానికి పాదయాత్రతో బయలుదేరినారు స్వాములకు ఇరుముడితో పూలమాలతో భజనలతో జలపెల్లి దేవాలయం నుండి రాత్రి బయలుదేరినారు స్వాములకు తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి స్వాములకు జల్లేపల్లి నుండి పెనుగంచిప్రోలు పాదయాత్ర ద్వారా వెళుతున్న స్వాములకు అల్పాహారాలు ఫలహారాలకు భిక్షకు భోజనమునకు అన్నిటి ఖర్చులకు 11 వ తారీకు రాత్రి అమ్మవారి కళ్యాణము వరకు స్వాములకు అయ్యే ఖర్చుల అన్నింటిని కూడా దాతలుగా గ్రామ జల్లేపల్లి సర్పంచి ఉపసర్పంచి భాష బోయిన శైలజ వీరన్న వారి కుటుంబ సభ్యులు సమకూర్చారు వీరు ఈ 12 వ తారీకు అమ్మవారి కళ్యాణానికి అక్కడ ఉండి వారి యొక్క 41 రోజుల దీక్షను పరిపూర్ణంగా అమ్మవారి గొప్ప చెప్పి తిరుగు ప్రయాణంగా బయలుదేరుతారు

# తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి ని కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ఇల్లందు ఫిబ్రవరి 9 నిజం చెబుతాం న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టిటిడి బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిని మహబూబాబాద్ పార్లమెంట్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు ఆదివారం భద్రాచలం వెళ్తున్న నర్సిరెడ్డిని మార్గం మధ్యలో పార్లమెంటు నాయకులు స్వాగతం తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు, ఆడక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసేవారికి తెలుగుదేశం పార్టీ సమోచిత స్థానం ఇస్తుందని నర్సిరెడ్డి గారిని చూస్తే తెలుస్తుంది తెలుస్తుందని వారు తెలిపారు వారు బోర్డు సభ్యులుగా కావడం చాలా సంతోషంగా ఉంది అని వారు తెలిపారుఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతో ముందంజలో ఉందని సభ్యత్వంలో కూడా పార్టీ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని ఇక్కడ తెలుగు తమ్ముళ్లు రాష్ట్రానికే ఆదర్శమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర



నాయకులు చాందావత్ రమేష్ బాబు,సీనియర్ నాయకులు ప్రేయంచంద్ వ్యాస్, కొడాలి శ్రీనివాస్,నల్లమల వేణు,మంచినేని రత్నాకర్, బుల్లెటు శ్రీను, దొడ్డి కృష్ణ కలిశారు...

# ప్రతి వ్యక్తి తాను నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

**- కలిసుంటే ఆనందం - ఆధిపత్యంతో అంతరాలు**
**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు-**
**- స్మార్ట్ వర్క్ తో టీమ్ నిర్మించుకోవాలి**
**- డబ్బు కంటే ఆశయమే ఐక్యతను పెంచుతుంది**
**- వినిమయదారీ విపరీతానికి చెక్ చెప్పాలి**

బోనకల్, ఫిబ్రవరి 9. నిజం చెపుతా%శీ%:మానవ సమాజాన్ని చీల్చుతున్న ఏ ఆధిపత్యానికైనా ఐకమత్యంతో చెక్ చెప్పొచ్చని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన టీమ్ బిల్డింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా కొండలరావు మాట్లాడుతూ డబ్బు జబ్బు, ఇతర ఆధిపత్యధోరణులు, అంతరాలను పెంచే సామాజిక ధోరణులు, ఆచారాలను వదిలించుకుంటేనే మనిషి ఋషిగా మారతాడన్నారు. తేలిక కాకున్నా ఇది అసాధ్యం మాత్రం కాదన్నారు. కలిసి శ్రమించే సంస్కృతి ఉన్నపుడే అసలైన ఆనందం విలువ తెలుస్తుందన్నారు. ప్రస్తుతం సమాజంలో ఓటుతో సహా ప్రతిదీ సరుకుగా మారిందన్నారు. పెట్టుబడి ప్రతి నట్టింట్లో విలయ తాండవం చేస్తోందన్నారు. అవసరం కోసం ఉత్పత్తి కాకుండా అమ్మకం కోసం ఉత్పత్తి చేసే సమాజం ఉండడమే దీనికి కారణం అన్నారు. సామాజిక అవసరాలను సమానంగా అందించగలిగే ఉత్పత్తి విధానం ఉన్నపుడు మాత్రమే వినిమయ సంస్కృతికి చెక్ చెప్పొచ్చని తెలిపారు. అప్పుడు మాత్రమే డబ్బుకు కాకుండా మనిషికి అసలైన విలువ పెరుగుతుందన్నారు. ఏ మనిషికి ఎప్పటికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండదన్నారు. పరస్పర సహకారం లేకుండా మానవ మనుగడ, సమాజ పురోగతి సాధ్యం కాదన్నారు. ప్రతి వ్యక్తి తాను నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి జీవితాంతం కృషి చేయాలని సూచించారు. తనతో పాటు తన టీమ్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆశయం కోసం పని చేసే టీమ్ నిరంతరం తమ పని విధానాన్ని సమీక్షించుకోవాలన్నారు. టీమ్ అంటే పదవులకోసం, సంపాదన కోసం, అధికారం



కోసం ముఠా కట్టడం కాకూడదని చెప్పారు. ఆశయం కోసం పని చేసే ఉన్నత విలువలు జీవితాంతం పెంచుకునే వారి సమూహం అన్నారు. ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, అప్పాచారి, చలమల అజయ్ కుమార్, హరికిషన్ రావు, రచ్చా శివరావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సామాజిక వర్గ పిల్లల విద్యాభివృద్ధికి కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా చేయూత..

## - కాకతీయ విద్యా ఫౌండేషన్ నాయకులు గూడూరు సత్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కాకతీయ విద్యా ఫౌండేషన్ నాయకులు శ్రీ గూడూరు సత్యనారాయణ ఆదివారం నాడు మణుగూరు విచ్చేసిన సందర్భముగా కమ్మ సంఘం నాయకులు స్వాగతం పలికారు.. కమ్మ సంఘం సేవా కార్యక్రమాలు గురుంచి ఆయన అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా కమ్మ పేద విద్యార్థులకు ఆంధ్రా, తెలంగాణ రాష్టాల్లో ఉచిత విద్య, హాస్టల్ వసతి లు కల్పిస్తున్నామని, అలాగే కమ్యూనిటీ కిచెన్ ద్వారా సేవలు అందిస్తూన్నామని మీ పరిధిలో ఎవరైనా తలిదండ్రులను కోల్పోయిన పేద విద్యార్థులకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని , ముందుగా మీ మండల పరిధిలో ఎంతమంది పేద విద్యార్థులు ఉన్నారో గుర్తించి వారికి అవగాహన కల్పిచాలని 6,7 మరియు 8 వ తరగతి విద్యార్థులకు ఈ అవకాశం ఉన్నదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మణుగూరు కమ్మ సంఘ గౌరవ అధ్యక్షులు దండా రాధ కృష్ణ, వీరపనేని చెన్నకేశవులు, అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, కమిటి సభ్యులు తోటకూరి సతిష్ కుమార్, ఈరెల్లి అచ్చయ్య చౌదరి, ఉడతానేని రవి, ధారపనేని హరికృష్ణ, ముప్పారపు నరసింహారావు (చిన్నా), ఉడతానేని శ్రీను, మల్లంపాటి వెంకటేశ్వర్లు, పూసులూరి శ్రీను తదితరులు



పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**- 2009 2010 పదో తరగతి బ్యాచ్**
**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెం**
**- ముఖ్య అతిథులు శ్రీలత,నాగేశ్వరరావు,ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి**

పాలేరు ఫిబ్రవరి 9 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీలత మేడం మాట్లాడుతూ 2004 ఆగస్టు నా పెద్ద కూతురు పుట్టింది ఇక్కడే ఇక్కడికి వచ్చిన తర్వాత ఇక్కడే ఇల్లు తీసుకోవాలని ఉన్నాను ఎందుకంటే చదవాలి చదివితేనే కదా ఏదైనా కూడా అని దాన్ని భయపెట్టి ఇప్పుడు ఒక ఏ తయారు చేయలేదు అనుకుంటే అది ఎప్పటికీ రాయిలాగనే ఉంటది. సో మిమ్మల్ని అప్పుడు చేసి ఉండొచ్చు చాలా గారాబలు చేయించావు ఎంత చక్కగా నాకన్నా భయం లేకపోతే ఏదీ ఉండదు దాని ద్వారా మీరు డెవలప్ అవ్వాలి కొంతవరకైనా చదవాలి, రాకపోవడం అనేది మన ఐక్య మీద ఉంటది అందరికీ ఒకేలాంటి బ్రెయిన్ ఉండదు బట్ ఎక్కడైనా ఉండండి ఎంత చదువుతో సంబంధం లేని పనులు చాలా ఉన్నాయి ఎక్కడున్నా కూడా మీరు టాపర్ గా ఉండండి మీ ఫీల్డ్ లో మీరు కాపర్ గా ఉండండి అది మాత్రం నేను చెప్పగలను ఇక్కడికి మాత్రమే నేను వచ్చి చాలా మంచి పని చేశారు, ఆ ఇబ్బంది పడతావు కదా అని చెప్పేసి ఉద్దేశంతో ఏమైనా సరే ఈ అకేషన్ మల్లి రాదు మీరు అంతే కదా మీకైనా సరే మాకైనా సరే ఇప్పుడు సార్ ఉన్నారు గెలవాలి అనిపించింది అనుకోండి నేను రాలేదు కదా అందుకని అవకాశం వచ్చినప్పుడు అన్ని గుచ్చుకోవాలి సంతృప్తికరంగా ఉంటది అనుకున్నప్పుడు ఎంత కష్టమైనా పడాలి. అది మాత్రం వాస్తవం నిజంగా అంటే నిజంగా చాలా హ్యాపీగా ఉంది మీ అందరిని చూడ్డం ఎందుకంటే ఇక్కడ మీ అందరికీ పొద్దున్నుంచి కొన్ని ఫోటోలు చూపిస్తాను. నేను షేర్ చేస్తాను, కొంచెం పర్మిషన్ ఎక్కువ ఇవ్వలేదు మీకు ప్రాక్టీస్ చేయించడానికి మా ఇంటికి సండే వరకు ప్రాక్టీస్ ఒక చిన్న డబ్బా లాంటిది ఉండేది అందులో మా వారితో ఖమ్మంలో సిడి లో అవన్నీ చేయించి గుర్తున్నాయా ఏమేం పాటలు నాకైతే కళ్లపెట్టిన దిక్కున వస్తే ఇప్పుడు నేను ఆ పిల్లల పేర్లు అందరూ చెప్పారు, కొంతమంది అలా ఉన్నాయి నాకున్న పిచ్చి ఏంటంటే మెమరీస్ స్పీచ్ ఎప్పుడైనా సరే ఫొటోస్ గ్యాదర్ చేసుకోవడం నాకు అలవాటు అదే అలవాటు ఈరోజు నీకు నేను షేర్ చేస్తే హ్యాపీగా అనిపిస్తది 2009 లో నేను సార్ ఒకేసారి వెళ్లాం అప్పుడు డిప్యూటీ మీరు ట్రాన్స్ఫర్ కి అప్లై చేస్తే ఉంటే స్కూల్లో నన్ను ఉండాలి లేకపోతే కౌన్సిలింగ్ దగ్గరనే ఉండాలి. మీరేమనుకున్నాను సర్లే ఎట్లాగో అందరూ కలుస్తారు కదా అని సరదాగా కౌన్సిలింగ్ దగ్గరికి వెళ్లాను, ఆ తర్వాత ఇక్కడే మొదలైంది నా



ప్రస్తావనము నేను ఉపరాష్ట్రపతి గారి ప్రోగ్రాం గవర్నమెంట్ ప్రోగ్రాం, 500 మెంబర్స్ ఉన్నారు వాళ్ళతో డిఫరెంట్ ప్లేసెస్ లో నేను ప్రోగ్రాం చేస్తా. సో ఎవ్రీథింగ్ తోనే ఉంది కాబట్టి ఖచ్చితంగా లేదు అందుకని మీ బ్యాచ్ కాదు ఏ బ్యాచ్ అందరూ నాతో కాంటాక్ట్ లో ఉన్నారు నేను చాలా పెళ్లిళ్లకు కూడా వచ్చా ఇక్కడికి చూసే ఉంటారు, ఏంటంటే మనం ఎట్లాగో గడిచిపోయిన కాలాన్ని తీసుకురాలేము కానీ ఆ మెమరీస్ ని గుర్తు చేసుకుంటే మనం కూడా హ్యాపీగా ఫీల్ అవుతాం అనేటువంటి ఒక ఫీలింగ్ ఎప్పుడూ ఉంటది ఎప్పుడో ఉంది ఇప్పుడు ఉంది ఎప్పటికీ కూడా ఉంటది సో మీరందరూ కూడా ఎప్పటికైనా సరే నేను చెప్పాను కదా ఫస్ట్ పాయింట్ లో నేను ఉండనివ్వండి ఒక హౌస్ వైఫ్ గాని పర్ఫెక్ట్ గా నీ పాత్ర నువ్వు ఏదైనా వర్క్ చేస్తున్నావంటే అందులో టాప్ గా ఉండడానికి ఒక ఇప్పుడు నేను సపోర్ట్ చేస్తున్నా రేపు నాకు ఒక పని ఉంది. నేను మార్నింగ్ ఇంటికి వెళ్ళాలి నాన్న అంటే 7:50 కి అక్కడ ఉన్నాం అనుకోండి నెక్స్ట్ టైం నెక్స్ట్ పిలుస్తాను అదే నువ్వు 8:30 కి వచ్చావ్ అనుకో అది లేరు కదా సో డిసిప్లిన్ అనేది ఎప్పుడు మీరు ఇచ్చిన ఆ యొక్క విలువైన వస్తువులు కాపాడుకునే ఛాన్స్ ఉంటుంది, నా భావన మన దగ్గర ఉంది, ఫైబర్ కాకుండా కాటన్ తో ఉన్న బయలుదేరుతుంటే 1200 రూపాయలు ఉంటుంది, వాటి మీద పిల్లల పేరు కాకుండా మీ బ్యాచ్ పేర్లతోటి నేను ఫీల్ చేసి ఒక ఫైవ్ ఇయర్స్ చైర్స్ సిరప్ కుండా కాపాడుకుంటూ 10 బ్యాచ్లు గాని ఐదు బ్యాచ్లు గాని ఇంచుకుంటూ తీసుకొచ్చాను,మన స్కూల్ పిల్లలు మన పిల్లలు క్రియేట్ చేసే దయచేసి మీ అందరికీ కూడా, థాంక్యూ బాయ్స్ గర్ల్స్ స్కూలు హాస్టల్ ల విద్యార్థులకి ఈ అవకాశం ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు, విజయలక్ష్మి హెచ్ఎం తిరుమలాయపాలెం ఈ యొక్క కార్యక్రమానికి 2009 2010 బ్యాచ్ విద్యార్థులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు స్కూల్లో బెంచ్ లు తక్కువ ఉండటం వల్ల విద్య విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుంది, మీ తరఫున బల్లాలు ఇప్పించగలరని ఆమె కోరారు,నాగేశ్వరావు హిందీ సార్ విద్యార్థులను చూస్తుంటే నాకెంతో సంతోషంగా ఉన్నది, పెళ్లిళ్లు అయిన వారికి సంసారం అంటే ఏ విధంగా నడుసుకోవాలన్నది, గురించి మాట్లాడుతూ, వారిని వారి పిల్లలను సంతోషాలతో ఉండాలని కోరారు,ప్రభాకర్ రెడ్డి పిటి సార్ క్రీడాకారులల్లో మీలాంటి విద్యార్థులను మన స్కూల్ తరపున వెళ్లాలని కోరిక, ఎన్నటికీ అలాగే ఉండిపోయింది, తిరుమలాయపాలెం స్కూల్ అంటేనే ఒక తీయటి జ్ఞాపకం, ఈ స్కూల్లో చదివిన మీకు మాకు అందరికీ తీయటి జ్ఞాపకం, మనసుంటే మార్గం ఉంటది అన్నట్టు, నేను వైజాగ్ టూర్ కి వెళ్లే వాడిని, మిమ్ముల కలవటానికి మిమ్ములను చూడటానికి మీతో కలిసి మాట్లాడటానికి నేను వచ్చాను, నా ఫ్రెండ్స్ తో తర్వాత అయినా కలవచ్చు మీతో కలవడం లేక పోతున్నాను ఆవేదనతో మిమ్ముల కలవడానికి వచ్చాను, ప్రభాకర్ రెడ్డి చక్కగా మాట్లాడారు,50 మంది విద్యార్థులతో తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా జరుపుకున్నారు,

## సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించిన ఐ ఐ సి టి కాలనీ వాసులు







**- 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 9 (నిజం చెబుతాం)బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మారెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఐ ఐ సి టి కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిరెడ్డిపద్మారెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐ ఐ సి టి కాలనీ చీఫ్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి సెక్రెటరీ రుద్ర దాసు మూర్తి రాజు కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి



**- శుభాకాంక్షలు తెలియజేసిన కాలనీవాసులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 9 (నిజం చెబుతాం)మేడిపల్లి మండలం ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో స్వరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన కాలనీవాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. కాలని అభివృద్ధి కోసం నా వంతు ఎల్లవేళలా సహకరిస్తానని అని అన్నారు. ఎన్నికల భాగంగా నాకు మద్దతుగా నిలిచిన మాసయ్యగౌడ్, నాగభూషణం గౌడ్, శ్రీహరి, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఏవీబీ చారి, సర్వేశ్, దర్మయ్య ఒగ్గు, బాల్‌రాజ్, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులకు సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి గెలుపొందిన సందర్భంగా కాలినివాసులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఢిల్లీ కీలక ప్రాధాన్యత..

కేంద్రంలో తమ అధికారం సంపూర్ణంగా చలాయించడానికి ఢిల్లీ పగ్గాలు చేతిలో పట్టుకోవడం తప్పనిసరి అని బిజెపి భావన. అందుకే స్వయంగా మోడీనే ప్రచార బాధ్యత మీద వేసుకోవడంతో పాటు ఎనిమిది నెలలుగా ఇందుకు తీవ్ర కసరత్తు చేశారు. ఆప్‌ను ఇక సహించం, మార్పు సాధిస్తాం అన్న ఎన్నికల నినాదం ఎత్తుకున్నారు. ఈ మధ్యనే రైతుల ఆందోళన పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. ఢిల్లీ రాజధాని కావడంతో అక్కడ నిరసనలు తెలిపే హక్కులకు కూడా ఇక ముప్పు వాటిల్లవచ్చు. పోలింగ్ ముగిశాక కూడా కేజ్రీవాల్, అతిషిలతో సహా పలువురు నాయకులపై కొత్త కేసులు నమోదు చేశారంటే వారి దాడి తీవ్రత తెలుస్తుంది. ఇప్పుడు ఈ ఫలితాలు వస్తుండగానే సచివాలయం మూసివేయడంతో సహా మరిన్ని దాడులకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తుంది. ఈ విజయం ప్రభావం ఎలా వుంటుందో, వివిధ రాజకీయ పార్టీలూ శక్తులూ ఎలా స్పందిస్తాయో చూడాలి. ఇన్ని చేసినా ప్రతిపక్షాలకు దాదాపు యాభై శాతం ఓట్లు రావడం గమనిస్తే ప్రజలలో ప్రజాస్వామిక కాంక్ష ఎంత లోతుగా వేళ్లూనుకుని వుందో తెలుస్తుంది. ఈ ఫలితాలను, పరిణామాలను మరింత కూలంకషంగా అధ్యయనం చేసి తగు పాఠాలు తీసుకోవడం జరుగుతుందని ఆశించాలి.దీంతోపాటే ఎన్నికల నిర్వహణపైనా ముందే సందేహాలు వ్యక్తమైనాయి. వాటిపైన కూడా సంతృప్తికరమైన సమాధానాలు రావలసే వుంటుంది. ఆప్ ముందే ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేస్తూ వచ్చింది. రాహుల్ గాంధీ కూడా లోక్‌సభ ప్రసంగంలోనే అభ్యంతరాలు లేవనెత్తారు. కనుక ఫలితాల తర్వాతా ఆ చర్చ కొనసాగవచ్చు. న్యాయపరమైన సాంకేతికమైన ప్రక్రియలు ఎలా వున్నా రాజకీయంగా నేర్చుకోవలసిన అంశాలు ఆచరణలో దిద్దుకోవలసిన పొరబాట్లపైనే దృష్టి పెట్టడం ఇక్కడ కీలకం.

# ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్‌కు అండగా నిలుస్తా

**- మౌళిక సదుపాయాలకల్పనకు రూ.20 లక్షల నిధులు మంజూరు**

**- కార్పొరేటర రజిత రమేశ్వర్‌రెడ్డికి కృతజతలు తెలిపిన ప్రతినిధులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 9 (నిజం చెబుతాం)ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్‌కు అన్ని వేళలలో అండగా నిలుస్తానని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. క్లబ్‌కు మంచి రోజులు వచ్చాయన్నారు. క్లబ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఉప్పల్ మెయిన్ రోడ్డులో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్‌కు ఇప్పటికే కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి సుమారు 400 గజాల స్థలాన్ని కేటాయించిన విషయం తెలిసిందే. ఇదే కాకుండా క్లబ్‌లో మౌళిక వసతులు, ఇతర ఏర్పాట్లకు రూ.20 లక్షల నిధులను కూడా కేటాయించారు. దీంతో ఉప్పల్ సీనియర్ సిటిజన్స్ క్లబ్ ప్రతినిధులు ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్‌లో మొదటి సారిగా క్లబ్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంతో పాటు అందులో మౌళిక సదుపాయాలను కూడా కల్పించేందుకు నిధులను మంజూరు చేయించడం



పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు శ్రీ మేకల రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్ మనోహర్ కుమారస్వామి నారాయణ గౌడ్ విజయకుమార్ లాలాపేట నర్సిహ్మా రెడ్డి మందముల అంజిరెడ్డి పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి..

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 9 (నిజం చెబుతాం)రామంతాపూర్‌లోని శ్రీరమణపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేయనున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి కూడా తన వంతుగా సహాయ, సహకారాలను అందించనున్నట్టుగా చెప్పారు.రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం స్లాబు నిర్మాణ పనులను పరమేశ్వర్‌రెడ్డి తెల్కల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీవాసులు ఆలయ నిర్మాణానికి పరమేశ్వర్‌రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి చేస్తున్న సహకారానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో




తెలకల మోహన్ రెడ్డి, పి.రాఘవేందర్ (అడ్వకేట్), పూస శ్రీనివాస్ సత్తి రెడ్డి లూకాస్ సుధాకర్ ,జి.పాండు, బండారి వెంకటేష్, అల్గోయ్ శ్రీనివాస్, అద్దంకి యాదగిరి, సుంకరి సంతోష్, టి.బాబురావు, సాయిబాబా, బొల్లి రాజు, లింగస్వామి



యాదవ్, శ్రీ శ్రీ స్వయంభూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ మెంబర్స్ శ్రీ రమణపురం కాలనీ రామంతపూర్, నరసింహారెడ్డి త్రిమూర్తులు (అడ్వకేట్) పాల్గొన్నారు

# గండి చిత్తారమ్మ జాతర లో కాంగ్రెస్ నాయకులు తోటకూర వజ్రెష్ యాదవ్ , నక్క ప్రభాకర్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 9 (నిజం చెబుతాం)మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్ పేట్ మండల పరిధిలోని పొన్నాల గ్రామంలో గండి చిత్తారమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ పొన్నాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పలువురు నాయకులుతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్ తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట్ శ్రీనివాస్ కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమ లత మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్లు దోసకాయల వేంకటేశ్ నర్సింహులు పొన్నాల మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ ఉప సర్పంచ్లు గడ్డం రమేష్ ,రమేశ్ నాయకులు లక్ష్మా రెడ్డి శ్రీనివాస్ యాదవ్ శశిధర్ రెడ్డి ,జగదీశ్ గౌడ్ బన్నీ భాను చందర్ ,వేంకటేశ్ వంశీ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, ఆప్ అనైక్యత - బిజెపి గెలుపు

దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. 27 సంవత్సరాలుగా అక్కడి అధికారానికి దూరంగా వుండిపోయిన బిజెపి అత్యధిక మెజార్టితో ప్రభుత్వంలోకి రాబోతున్నది. 1998 కి ముందు దీర్ఘకాలం పాటు బిజెపి పట్టులో వుండి 1998-2013 మధ్య కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన (శాసనసభ వరకూ) ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ ఆ పార్టీ చేజారిపోయింది. ఎలాగైనా ఉనికి కాపాడుకోవాలని పాకులాడిన కాంగ్రెస్ ఖాతానే తెరవలేకపోయింది. ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఇడి కేసులలో వరుసగా సవాళ్లనెదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ఓడిపోయారు. ఆయన సన్నిహితులైన ముఖ్య నాయకులు కూడా ఓటమి చవిచూశారు. 2014, 2019 ఎన్నికలలో లోక్‌సభ స్థానాలు మొత్తం తెచ్చుకుని కూడా 2015, 2020 శాసనసభ ఎన్నికలలో బోల్తాపడిన బిజెపి ఈ సారి మాత్రం 2024 నాటి ఫలితాలనే కొనసాగించగలిగింది. లోక్‌సభలో స్వంతంగా మెజార్టి తెచ్చుకోలేక చతికిల పడిన ప్రధాని మోడీ నాయకత్వంలో ఢిల్లీని కైవసం చేసుకోవడంతో ఎక్కడ లేని ఉత్సాహం వచ్చినట్టు హడావుడి చేస్తున్నారు. విడివిడిగా తలపడిన ఆప్ 43 శాతం పైన, కాంగ్రెస్ ఆరు శాతంపైన ఓట్లు తెచ్చుకుని కూడా తమలో తామే ఓట్లు చీల్చుకుని బిజెపి నెత్తిన పాలు పోశాయి.మొండిపట్టుతో ఓటమిశాసనసభ ఎన్నికల ప్రకటనకు ముందు నుంచి కాంగ్రెస్, ఆప్‌లు కలిస పోటీ చేస్తాయా లేదా అన్నదే కీలకాంశంగా చర్చ జరిగింది. కాంగ్రెస్ విషయానికి వస్తే ఇటీవల హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేని చోట మాత్రం ఇతరులు ఇవ్వాలని కాంగ్రెస్ కోరుకోవడం 'ఇండియా' వేదికలో భాగస్వాములు ఆమోదించడం లేదు. ఢిల్లీ వరకైతే ఆప్, కాంగ్రెస్ రెండూ ఒంటరిగానే వెళతామని గతంలోనే ప్రకటించాయి. ఆప్ కూడా అదే కోరుకుంది. లిక్కర్ స్కాంలో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ బెయిలు మీద బయటకు రాగానే తాము ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించారు. ఎందుకంటే అంతకు ముందు జరిగిన హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. ఫలితాలలో ఘోరంగా దెబ్బతిన్న తర్వాత కూడా కాంగ్రెస్ కలసి పోటీ చేయకపోవడం నష్టం కలిగించిందని ఒప్పుకోవడం లేదు. పైగా ఇందుకు బాధ్యత తమది కాదన్నట్టే మాట్లాడుతున్నది. ఫలితాలు వస్తుండగానే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఒక ట్వీట్ చేస్తూ మీరు పోట్లాడుకుంటూ వుండండి. వారు గెలుస్తూ వుంటారని హెచ్చరించారు. నిజానికి కాశ్మీర్ ఎన్నికలలో కూడా నేషనల్ కాన్ఫరెన్స్, సిపిఎంలతో కలసి పోటీ చేసిన కాంగ్రెస్ వ్యవహరించిన తీరు, సాధించిన ఫలితాలు ప్రతికూలంగా వున్నాయి. ఉత్తరాది చివర ఉమర్ ఆ విధంగా వ్యాఖ్యానిస్తే తెలంగాణలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా అదే తరహాలో రాహుల్ గాంధీ వల్లనే బిజెపి గెలవగలిగిందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. నిజానికి తెలంగాణలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పరస్పర పోటీలో బిజెపి లబ్ధి పొందుతున్నదని దేశమంతటికీ తెలుసు. ఇక నేరుగా ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందన చూస్తే తమ పాలనలో చేసిన పనులు చెప్పుకుని, విజయం సాధించిన బిజెపికి శుభాకాంక్షలు చెప్పడం తప్ప ఓటమిపై ఆత్మ విమర్శ, పరిశీలన కనిపించవు.కేసులతో వేధింపులుఆప్ ఓటమికి దారి తీసిన తప్పిదాలు, పాలనలో పొరబాట్లు చాలా వున్నాయి. లిక్కర్ స్కాం వంటి ఆరోపణలకు అవకాశం ఇవ్వడం కూడా సమర్థనీయం కాదు. లౌకికతత్వం కోసం పోరాడటంలోనూ. బిజెపి వ్యతిరేకులను కలుపుకొని పోవడంలోనూ ఆప్ పెద్ద ఆసక్తి చూపింది లేదు. వ్యక్తిగతంగా కేజ్రీవాల్ కూడా తనే ప్రత్యామ్నాయం అన్న సంకేతాలిస్తూ వచ్చారు. కొన్ని సందర్భాల్లో మతపరమైన క్రతువులలోనూ పాల్గొని అత్యుత్సాహం ప్రదర్శించారు. రాజకీయ విధానాల పరంగా స్థిరత్వం లేకపోవడం నిజమే అయినా రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించిన తీరు మాత్రం సరి కాదు. ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కళ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం వివిధ రాష్ట్రాలు సందర్శించి మద్దతు కోరడం అందులో భాగమే. కానీ ఢిల్లీకి వచ్చేసరికి కాంగ్రెస్, ఆప్ తీవ్ర ప్రత్యర్థులుగానే వ్యవహరించాయి. ఉభయ పార్టీలూ తమ దారిలో తాము నడిచాయి. అందువల్లనే ఈ పరాజయం అనివార్యమైంది. పొలిటికల్ స్టార్టప్‌లా కొన్ని ప్రయోగాలతో దేశాన్ని ఆకర్షించిన ఆప్ పదేళ్ల తర్వాత పరాజయం కొనితెచ్చుకుంది. కేసుల ఒత్తిడి కారణంగా కేజ్రీవాల్ వైదొలగి అతిషిని ముఖ్యమంత్రిని చేసినా ఆయనను మళ్లీ పదవిలో కూర్చోబెట్టడమే తన లక్ష్యమని ఆమె ప్రకటించారు. ఆయన కూర్చున్న కుర్చీలో కూర్చోబోనంటూ అతి వినయం ప్రదర్శించడం ఒక విధంగా తమిళనాడులో పన్నీర్ సెల్వన్ జయలలిత పట్ల వ్యవహరించిన తీరును గుర్తు చేసింది. ఎన్నికల్లో చివరకు ఆమె గెలవగా కేజ్రీవాల్ మాత్రం ఓడిపోయారు. అవినీతిపై పోరాటంలో ఒకప్పుడు ఆయనకు మార్గదర్శిగా వుండిన అన్నా హజారే వెంటనే రంగంలోకి వచ్చి ఏకపక్షంగా శాపనార్థాలు పెట్టడంలో సమతుల్యత లోపించింది. అంటే ఇతర రాజ్యాంగ ప్రజాస్వామిక కోణాలు ఆయన పట్టించుకోలేదని చెప్పాలి.ద్వంద్వ ప్రమాణాలుతమాషా ఏమంటే లిక్కర్ స్కాంతో సంబంధం వున్న మాగుంట శ్రీనివాసరెడ్డి టిడిపి ఎంపీగా ఎన్డీఎలోనే వున్నారు. ఢిల్లీలో మొదలైన ఈ స్కాంలోనే బిఆర్ఎస్ ఎంఎల్‌సి, కెసిఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసి చాలా కాలం జైలులో నిర్బంధించారు. ఆరోపణలను విచారించ వలసిందే గానీ తమతో వుంటే ఒకలా లేకపోతే మరోలా ద్వంద్వ ప్రమాణాలు పాటించడం ఎలా చెల్లుతుంది? ఢిల్లీ బిజెపి నాయకులు ముఖ్యమంత్రి అతిషితో సహా అనేక మంది నాయకులపై చవకబారు వ్యాఖ్యలతో వివాదాలు రగిలించారు. బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెచ్చారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నుంచి ప్రచారం ఆపేయాలని నిబంధనలున్నా ప్రధాని మోడీ త్రివేణీ సంగమంలో మహాకుంభ స్నానం చేసి మతపరమైన సంకేతాలు పంపించారు. ప్రతిపక్షాల వాగ్దానాలను రేవడీ (తాయిలం)గా అపహాస్యం చేసే మోడీ స్వయంగా ఢిల్లీ వాసులకు ఆపద మొక్కుల్లాంటి వరాల వాన కురిపించారు. ఏకంగా మూడు ఎన్నికల ప్రణాళికలు ప్రకటిస్తూ కొత్త కొత్త వాగ్దానాలు గుప్పించారు. సరిగ్గా బడ్జెట్‌లో ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచడం కూడా ఢిల్లీ ఎన్నికల కోణంలోనేనన్న అభిప్రాయం నెలకొన్నది. తాము వస్తే ఆప్ పథకాలను రద్దు చేస్తామన్నది ప్రచారం మాత్రమేనని అన్నీ యథాతథంగా కొనసాగిస్తామని ప్రచారం చేసింది. ఈ సామదానబేధ దండోపాయాలతో పాటు ప్రతిపక్షాల ఓట్ల చీలిక కూడా తోడై బిజెపి పెద్ద విజయమే సాధించగలిగింది.